వాహిని
గత వారం పుస్తకాలపై సమీక్షలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 82, పేజీలు : 12 వెల : 8.00


మూడు ప్రాంతాల్లో మోడీ సుడిగాలి పర్యటన

గుజరాత్‌లో ఆప్‌నేత యువరాజ్ సింగ్ అరెస్టు

5లో



శనివారం శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్తున్న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్

## సింగపూర్ ఉపగ్రహాలతో నింగిలోకి పిఎస్ఎల్‌వి సి-55

### ఇక షార్ నుంచి వందలాది రాకెట్ ప్రయోగాలు: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి/ శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి) సిరీస్‌లో మరో 'ఘన' విజయాన్ని సొంతం చేసుకున్నారు. షార్‌లో తొలిసారి రెండుచోట్ల రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న ఈ రాకెట్ తొలి ప్రయత్నంలోనే విజయం సాధించింది. శ్రీహరికోటలో నూతనంగా పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్) అనే అధునాతన భవన సౌకర్యం ఈ ప్రయోగం ద్వారా ఇస్రోకు అందుబాటులోకి వచ్చింది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ≫2

## రాష్ట్రంలోని గ్రామాలలో కొత్త సాంకేతిక విప్లవం

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతనిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికి నూతన సాంకేతిక సమాచార వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.పట్టణ,నగర ప్రాంతాల్లో అంతర్జాలం ద్వారా లభించే సేవలన్నింటిని పూర్తి స్దాయిలో గ్రామాలకు తీసుకుని వస్తోంది.ఇందులో భాగంగానే డిజిటల్ లైబ్రరీ వ్యవస్దను బలోపేతం చేస్తోంది.వీటి ద్వారా పల్లెల్లోనే ఆధునీక సాంకేతిక సమాచార వ్యవస్దను అందుబాటులో తీసుకుని వస్తోంది.అంతర్జాతీయ స్దాయిలో ఎక్కడ ఏ పరిణామం చోటు చేసుకున్నా క్షణాల్లో గ్రామాలకు అందే దిశలో ఈ సాంకేతిక వ్యవస్దను ఏర్పాటు చేస్తుంది. ఇంతటి ప్రయోజనమున్న డిజిటల్ లైబ్రరీలను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఆధునీక పరిజ్ఞా ≫2



12,279 పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు

వాటిలో పూర్తిస్థాయిలో కంప్యూటర్లు, ప్రింటర్లు

నిర్విరామంగా ఇంటర్నెట్: సిఎం జగన్

## ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..

### ట్రస్టు అధికారులు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వస్తున్న సమాచారంలో వాస్తవం లేదని ఆ ట్రస్టు అధికారులు ప్రకటించారు.ఆరోగ్యశ్రీ సేవలను మే1వ తేదినుంచి నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేస్తున్నట్లు ప్రసార,ప్రచురణ మాధ్యమాల్లో కీలకంగా వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు స్పందించింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రులకు ట్రస్ట్ రూ. 2000కోట్లు బకాయి పడలేదని వివరించింది. మే1 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే ప్రస్తక్తే లేదన్నారు.ఎప్పటి మాదిరిగానే ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగుతాయన్నారు.అందువలన పేదలు,అరు ్హైన వారు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చునన్నారు. ఆసుపత్రిలోని ఆరోగ్యమిత్రాలను సంప్రదించి యథా విధంగా సేవలు పొందవలసిందిగా ఆరోగ్యశ్రీ ≫2



2లో

ప్రముఖ సాహితీవేత్త రవ్వా శ్రీహరి ఇక లేరు

గోవిందుని దర్శన టిక్కెట్ల మార్ఫింగ్‌పై

## విజిలెన్స్ ప్రత్యేక దృష్టి!

### ఎమ్మెల్సీ గుట్టురట్టుతో మరికొందరిపై అభియోగాలు?

సంచలనం రేకెత్తిస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అక్రమాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో విఐపి బ్రేక్ దర్శనాలకు ప్రత్యేకతఉంది. ఈ విఐపి బ్రేక్‌లో భక్తులు ప్రోటో కాల్ బ్రేక్ దర్శనాలకు ఆనందనిలయంలో ఆలయంలోపల కులశేఖరపడి వరకు (స్వామివారి మూలవిరాట్టుకు కొంతదగ్గరగా)వెళ్ళి ప్రశాంతంగా దివ్య మంగళరూపాన్ని దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ రాములవారి ≫6

## త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్



### ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

### విధాన నిర్ణయం తీసుకొన్న సిఎం: మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నవారికి ఏపీ ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.విశాఖలో కార్యనిర్వహక రాజధానిని ఏర్పాటు చేయాలన్నది తమ పాలసీ అన్నారు. ఈ విషయానికి కట్టుబడి ≫2

## ఘనంగా రంజాన్

### ఈద్గాల వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పల్లె నుంచి నగరం వరకు ఈద్‌గాల వద్ద ముస్లింసోదరులు సంప్రదాయ సిద్దంగా సాముహిక ప్రార్ధనలు (నమాజ్)నిర్వహించారు. ఇస్లాం సంప్రదాయక పద్దతుల్లో ≫2




shop online at www.cmrjewellery.com
CMRJewelleryIndia CMRJewellery
THE MOST TRUSTED JEWELLERY BRAND
సి.బి.ఎం. కాంపౌండ్ 7799970090 | జడ్జి కోర్ట్ 8142330888 | గాజువాక 9052338222 | గోపాలపట్నం 8142330666 | విజయనగరం 9052332888 నర్సీపట్నం 8886636802 | శ్రీకాకుళం 9052338444 | కాకినాడ 8142339000
రాజమహేంద్రవరం 8142339111 | అమలాపురం 8142264446 | ఏలూరు 8142331777 | విజయవాడ 9133387115 | ఒంగోలు 9063276916 | తిరుపతి 9052336888 | కొత్తగూడెం 7670901503 | ఖమ్మం 7670901560



శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న వీక్షకులు

# షార్‌కు హ్యాట్రిక్

### మూడు నెలల్లో మూడు రకాల రాకెట్ ప్రయోగాలు
### అన్నింటిలోనూ కమర్షియల్ లాభాలు
### ఇక ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్ల ప్రయోగాలతో మరింత బిజీ

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** శ్రీహరికోటకు హ్యాట్రిక్ దక్కింది. ఈ ఏడాది ఇస్రో శాస్త్రవేత్తలకు అంతా కలిసొస్తోంది. విభిన్న ప్రయోగాలు, పరిశోధనలు విజయవంతంగా చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయంతో మూడు నెలల్లో మూడు విజయాలను శాస్త్రవేత్తలు సొంతం చేసుకున్నారు.అవి కూడా విభిన్న రాకెట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఎస్ఎస్ఎల్‌వి డి-2 అనే ఛోటా భాయ్‌గా పిలిచే రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ నింగిలోకి చేర్చింది. ఆ తర్వాత మార్చి 25న బాహుబలిగా పేరుగాంచిన ఎల్‌విఎం3 రాకెట్ 36 వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణితో కక్ష్యలోకి దూసుకెళ్లింది. శనివారం ఏప్రిల్ 22న భారత శాస్త్రవేత్తలకు ఘనకీర్తిని తీసుకొచ్చిన పిఎస్ఎల్‌వి సిరీస్‌లో 57వ రాకెట్ పిఎస్ఎల్‌వి సి-55 ప్రయోగం విజయవంతమైంది. రెండు సింగపూర్ ఉపగ్రహాలతో పాటు నాలుగవ దశలో అమర్చిన ఏడు ఉపకరణాలతో ఈ రాకెట్ ఘనంగా గగనం వైపు దూసుకెళ్లింది. ఈ మూడు ప్రయోగాల విజయం తర్వాత ఇంకో సిరీస్‌లోని జిఎస్ఎల్‌వి రాకెట్‌ను వచ్చే నెలలోనే ప్రయోగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చి మనదేశంలోని ప్రయాణికులకు మార్గదర్శి కానున్నారు. ఇక గ్రహాల పరిశోధనలకు గగన యానానికి కూడా అన్నీ సిద్ధం చేశారు. శ్రీహరికోటకు దక్కుతున్న ఈ వరుస విజయాలతో ఇస్రోకు వాణిజ్య లాభాలే కాకుండా అంతర్జాతీయ కీర్తిప్రతిష్టలు దక్కుతున్నాయి. ఇప్పటికే పలు ప్రైవేటు స్టార్టప్‌లు మన శ్రీహరికోట నుంచి వారి రాకెట్లను ప్రయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. గతఏడాది ఒక రాకెట్ ఇదే విధంగా ఇక్కడి నుంచి విజయవంతంగా అంతరిక్షానికి దూసుకెళ్లింది.శనివారం శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ అనంతరం శాస్త్రవేత్తలు హుషారుగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ క్రిక్కిరిసిపోయింది. సందర్శకులు ఎండను సైతం లెక్కచేయకుండా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. శ్రీహరికోటకు మరిన్ని మంచిరోజులు వస్తాయని, భారీ ప్రయోగాలతో పాటు సరికొత్త ప్రాజెక్టులు మంజూరవుతాయని స్థానికులు కూడా నమ్ముతున్నారు. రాకెట్ ప్రయోగం కోసం ఎల్లప్పుడు వేయికళ్లతో ఎదురుచూస్తున్న శ్రీహరికోట, సమీప పల్లెలు, పట్టణాల ప్రజలు ఎర్రటి ఎండలోనూ ఈరాకెట్ ప్రయోగాన్ని వీక్షించి ప్రయోగ విజయం సంగతి తెలుసుకొని మురిసిపోయారు.

**పిఎస్ఎల్‌విలో నాలుగవ దశ ఏమైంది ?:** శనివారం మధ్యాహ్నం ప్రయోగించిన పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌లోని నాలుగో దశ ఏమైంది అన్నది సాయంత్రం వరకు ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి రెండు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చిన అనంతరం రాకెట్‌లోని శీర్షభాగాన ఉన్న నాలుగవ దశ కూడా ముగుస్తుంది. అయితే ఈ సారి ఈ నాలుగో దశలో కీలక ఉపకరణాలను ఉంచి ప్రయోగించారు. అక్కడే ఉన్న రెండు సింగపూర్ ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరినప్పటికీ ఈ ఏడు ఉపకరణాలు మాత్రం నాలుగవ దశలోనే ఉండిపోయాయి. ఇటువంటి ప్రయోగాలు గత పదేళ్లలో పలుసార్లు జరిగాయి. నాలుగో దశతోనే ఉండి అవి పనిచేస్తాయి. ఈ సారి ఈ దశకు సోలార్ ప్యానళ్లు అమర్చడం వల్ల వాటి ద్వారా సౌరశక్తిని తీసుకొని ఎక్కువరోజులు ఉపకరణాలు పనిచేసే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. దీనికితోడు ఏడు ఉపకరణాలలో ప్రైవేటు వారి కీలకఉపకరణాలు కూడా ఇందులో ప్రవేశపెట్టారని, అవి సక్రమంగా పనిచేస్తే అంతరిక్షం నుంచి విలువైన సంకేతాలు భూకేంద్రాలకు అందుతాయని చెప్తున్నారు. ఇవి నాలుగో దశ నుంచి విడిచిపెట్టకపోవడం వల్ల ఆ ఉపకరణాలు ఏమయ్యాయన్న సందేహం పలువురిలో ఉంది. అవి అక్కడి నుంచే పనిచేస్తాయన్న నిజాన్ని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

# పిఎస్‌ఎల్‌వి సి-55

≫ ఉపగ్రహాలను పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ గురితప్పకుండా అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. శనివారం మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతున్న వేళ సరిగ్గా 2.20 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) మొదటి ప్రయోగ వేదిక నుంచి నిప్పులు చెరుగుతూ ఈ రాకెట్ గగనతలానికి దూసుకెళ్లింది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే కరెక్ట్‌గా 19 నిమిషాల 51 సెకన్లకు సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. నాలుగు దశల ఈ రాకెట్ వడివడిగా గగన యానం చేసి తొలి ఉపగ్రహాన్ని విడిచిపెట్టడంతో అది కూడా 99.99 శాతం నిర్దేశిత కక్ష్యకు చేరడంతో శాస్త్రవేత్తలు ఒక్కసారిగా చప్పట్లు కొట్టారు. శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్‌తో పాటు పలువురు మాజీ ఛైర్మన్లు, దేశంలోని వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్ అధికారులు, సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. తొలి ఉపగ్రహం టెలియోస్-2 రాకెట్ నుంచి అంతరిక్షంలో విడిపోయిన దృశ్యాలు డిజిటల్ తెరలపై స్పష్టంగా కనిపించాయి. అనంతరం సరిగ్గా ఒక్క నిమిషంలోనే లూమ్‌లైట్-4 అనే ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. దీనితో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్‌కు కరచాలనాలు, కౌగిలింతలు ఉక్కిరి బిక్కిరి చేశాయి. పిఎస్ఎల్‌వి రాకెట్లు విజయవంతం కొత్త కాకపోయినప్పటికీ ఈసారి ఒక ప్రత్యేకతగా ఈ రాకెట్‌లోని దశలను అనుసంధానం చేసి గురితప్పకుండా రాకెట్ ప్రయాణించడం శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచింది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో 57వ ప్రయోగం కాగా, తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి రూపొందించే ఈ తరహా రాకెట్లలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా నిర్మించడం ఇది 16వ సారి. 44.4 మీటర్లు ఎత్తు, ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో నాలుగవ దశ అత్యంత కీలకంగా మారింది. ఈ దశలో భారత శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా ఏడు పేలోడ్లను అమర్చారు. ఇవి అంతరిక్షం నుంచి కొన్ని కీలక పరిశోధనలకు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించారు. నాలుగో దశలో పైభాగాన సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఆ దశ లోపలున్న పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2ను ప్రయోగించారు. ఇలా చేయడం ఇస్రోకు ఇది మూడవసారి. గతంలో ఎక్విప్‌మెంట్ డేగా తీసే విధానం, అనంతరం పిఒఇఎంగా మారింది. ఈ ఏడు ఉపకరణాలు అంతరిక్షంలో పనిచేస్తున్నట్లు నాలుగవ దశలోనే ఇది ఇమిడి ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వీటి పనితీరు గురించి మీడియా వారు ప్రశ్నించగా, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రత్యేకంగా స్పందించారు. అవి రోజుల పాటు గాని, నెలలపాటు గాని తమకు సేవలు అందించగలవని ఆయన చెప్పారు. ఒకవేళ ఆరునెలలు అవి పనిచేస్తే తాము మరింత సంతోషిస్తామని, మరిన్ని సేవలు అందుకుంటామని కూడా ఆయన అన్నారు. మొత్తంమీద ఈ ప్రయోగంలో రెండు కమర్షియల్ శాటిలైట్లతో పాటు ఏడు ఉపకరణాలు ప్రయోగించినట్లయింది. సింగపూర్ శాటిలైట్ టెలియోస్-2 బరువు 741 కిలోలు కాగా, లూమ్‌లైట్-4 ఉపగ్రహం బరువు 16 కిలోలుగా ఉంది. భూమికి 586 కిలోమీటర్ల ఎత్తులో రాకెట్ వీటిని విడిచిపెట్టింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇది 5వ రాకెట్ ప్రయోగం కాగా, పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించడం కూడా ఇది 5వ సారి. ఇప్పటికి 400కు పైగా వివిధ దేశాలకు చెందిన ఉపగ్రహాలను మన పిఎస్ఎల్‌వి రాకెట్లు అంతరిక్షంలోకి చేర్చి భారత్‌కు లాభాల పంట పండించాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగ అనంతరం మాట్లాడుతూ తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పిఎస్ఎల్‌వి రాకెట్ల నిర్మాణం అందుబాటులోకి వచ్చిన కారణంగా ఇకపై వందలాది రాకెట్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించుకునే అవకాశం లభించిందని ఇనుమడించిన ఉత్సాహంతో చెప్పారు. అందులో ఎక్కువగా కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## రవ్వా శ్రీహరి ఇక లేరు

**హైదరాబాద్ / నల్లగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య రవ్వా శ్రీహరి అస్వస్థతతో శుక్రవారం రాత్రి కన్నుమూసారు. రవ్వా శ్రీహరి మృతి పట్ల పలువురు సాహితీవేత్తలు, రచయితలు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఆయన మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరనిలోటని పలువురు సాహితీ వేత్తలు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమా రులు ఉన్నారు. నల్గొండ జిల్లా వెల్వర్తి గ్రామంలో సెప్టెంబర్ 12, 1943లో జన్మించిన శ్రీహరి యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సంస్కృత అధ్యయన కేంద్రంలో విద్య అభ్యసించారు. ఆయన హైదరాబాద్‌లోని సీతారాంబాగ్‌లో కల సంస్కృత కళాశాలలో డిఓఎల్. బిఓఎల్ వ్యారణం చదివారు. శఠకోప రామానుజాచార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి, అమ రవాది కృష్ణమాచార్యుల వద్ద మహాభాష్యాంతం వ్యాకరణం చదువుకున్నారు. బిఓఎల్ వ్యాకరణంలో పాసైన వెంటనే వివేకవర్ధిని కళాశాలలో తెలుగు పండితులుగాచేశాడు. క్రమంగా బిఏ,తెలుగు పం డిత శిక్షణ చేశాక, ఎం.ఏ తెలుగు సంస్కృతం చేసి ఆంధ్ర సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం చేసి,ఆంధ్రసారసత్వపరిషత్తులో లెక్చరర్‌గా 1967 లో పనిచేశారు. సారస్వత పరిషత్తు విద్యార్థులకు సంస్కృతం, తెలుగూరెండూ బోధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో 1973లో ఉద్యోగంలో చేరడంతో ఆచార్యబిరుదురాజు రామరాజు సలహాతో తెలుగులో భాస్కర రామాయణం మీద పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాపొందారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పదిహేడు సంవత్సరాలు బోధన, పరిశోధనల్ని నిర్వహించి శ్రీహరి ద్రావిడవిశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షులుగా నియమితుడయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణల విభాగానికి ఎడిటర్ ఇన్ ఇంచార్జిగా పనిచేశాడు. అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందారు.తెలుగులో అలబ్ధవాఙ్మయం, తెలంగాణ మాండలికాలు కావ్యప్రయోగాలు, నల్లగొండ జిల్లా ప్రజలభాష,వ్యాకరణ గ్రంథాలు, సిద్ధాన్త కౌముది, అష్టాధ్యాయీవ్యాఖ్యానం తదితర గ్రంథాలు రచించారు.



శనివారం న్యూఢిల్లీలో 4జి మొబైల్ టవర్స్‌పై మీడియాకు వివరిస్తున్న రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్

# కొత్త సాంకేతిక విప్లవం

≫ నాన్ని అను గుణంగా డిజిటల్ లైబ్రరీల్లో అన్ని సదుపాయాలు కల్పిం చాలని ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందని సీఎం జగన్ ఎప్పటికప్పుడు పునరు ద్ఘాటిస్తున్నారు. గ్రామాల్లో అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సా ఆర్ డిజిట ల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచా రశాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ అంశంపై ఆయా సందర్భాల్లో సీఎం జగన్మోహనరెడ్డి అధికా రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామన్నారు.తొలివిడుతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందు బాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం అధికారులకు వివరించారు.ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ పూర్తి కావొచ్చిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలి పారు. ఈ యేడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహన రెడ్డి ఆదేశించారు. ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటరె ్నట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు,.. గ్రామాలో ్ల వర్క్ ఫ్ర ం హోం కాన్సెప్ట్‌లె భాగంగా ఇంటర్నెట్,డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల నుంచి పోటీ పరీక్షలకు సన్నద్దమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు.వీటిని సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు.డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూరయితే ఫేజ్-1లో కం ప్యూటర్,ప్రింటర్లు, కంప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్థాయి డిజిటల్ లైబ్రరీలు అందు బాటులోకి వస్తాయన్నారు.అలా దశలవారిగా జూన్ నాటికి డిజిటల్ లైబ్రరీల నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు.తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అన్‌ఇంటరెప్టడ్(అవరోధాలులేని) బ్యాండ్ విడ్త్‌తో కూడిన ఇంటర్నెట్ (అంతర్జాల) సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు,గ్రామీణ ప్రాంతాలతో పాటుగా నగరాలు,పట్టణాల్లో డివిజన్,వార్డు స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టిందివిలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలాజీని వినియోగించవచ్చునన్నారు. అనంతపురం, చిత్తూరు,విశాఖపట్టణంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు.ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు,స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్క్‌టాప్ కంప్యూటర్ పరికరాలతోను,సిస్టం,ప్లాస్టిక్ చైర్లు.ఫ్యాన్లు, ట్యూబులైట్లు,ఐరన్ రాక్స్,పుస్తకాలు,మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు.డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతంశాలను ప్రజలకు చెరువకు తీసుకుని వెళ్తారు..పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాని ్న అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్న విషయాన్ని వివరిస్తారు..ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు,వాటి ఫలితాలు,లబ్ధి తదితరంశాలపై సీఎం జగన్ తీసుకుంటున్న శ్రద్ధ తదితరంశాలలు ప్రజలకు వివరిస్తారు.ఇందుకు అనుగుణంగా.ఆయా విభాగాల వారిగా డిజిటల్ లైబ్రరీలకు సమాచార వ్యవస్థ ద్వారా అనుసంధానం చేస్తారు..డిజిటల్ లైబ్రరీలకు తోడుగా గ్రామాల్లో ప్రతి ప్రభుత్వపాఠశాలల్లో డిజిటల్ తరగతులు స్థాయిని బట్టి అందుబాటులోకి వస్తాయన్నారు.ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం,అంతర్జాల ప్రయోజనంపై అవగాహన కల్పిస్తారన్నారు.గ్రామాల్లో సాంకేతిక విప్లవం తీసుకుని వస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేసారు.డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ, అంతర్జాలం అందుబాటులోకి తీసుకుని రావడంతో గ్రామాలు అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామా లపైన అవగాహనను ఏర్పాటు చేసుకుంటారు.ప్రతి పంచాయతీ పరిధిలోను డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ అం దుబాటులో ఉంటుంది.సీఎం జగన్ ఆశించినట్లుగా గ్రామస్థాయి నుంచే విద్యార్థులు, నిరుద్యోగులు వైజ్ఞా నికంశాలపై అవగాహనకు వీలులభిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా డిజిటల్ లైబ్రరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

### వారం - వర్జ్యం

23-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
తదియ ఉ.08-04; రోహిణి రా.12-46
వర్జ్యం సా.04-26 ల 06-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## ఘనంగా రంజాన్

≫ముస్లిము సోదరులు ప్రార్ధన స్థలాలు.మసీదుల్లో పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులకు ఇతర మతాల వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ అబ్దుల్ నశీర్ రంజాను పర్వదినం అందరికి సర్వశుభాలు కలుగజేయాలని ఆకాంక్షించారు.సీఎం జగన్ సందర్భంగా ముస్లిమ్‌సోదరులకు అభినందనలు తెలిపారు. అల్లాహ్ రక్షణ,కరుణ,పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తూ.బీద,ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఉన్నదానిలో ఎంతో కొంత దాన ధర్మాలు చేస్తూ సేవా దృక్పదానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కల్యాణ్ రంజాన్ సందర్భంగా ముస్లిములకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని పలు మసీదులు దగ్గర బీదసాదలకు రంజాన్ సందర్భంగా అన్న,వస్త్ర,వస్తుదానాలను నిర్వహించారు.

## త్వరలో డిఎస్సీ నోటిఫికేషన్

≫ ఉంటామన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటారన్నారు.రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టులు ఎక్కడిక్కడ భర్తీ చేస్తామన్నారు. సంపన్నులకు మాత్రమే పరిమితమైన విద్యను పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు అందిస్తున్నామన్నారు.నాడు,నేడు కింద పాఠశాలలను అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దారు.సీఎం జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా 1998డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇచ్చారన్నారు.ఇక తాజాగా డీఎస్సీని కుడా నిర్వహిస్తామని స్పష్టం చేసారు. ఉపాధ్యాయులు,ఉద్యోగుల బదిలీపై సమీక్షించినట్లు తెలిపారు.ఇందుకోసం ఇతర రాష్ట్రాలలోని అంశాలను కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.విశాఖపట్టణం పరిపాలన రాజధానికి ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ విధానం అన్నారు.ఇందుకు ప్రజామోదం కుడా ఉందని,స్థానిక సంస్థల ఫలితాలు తెలిపాయన్నారు. చంద్రబాబు అమరావతిలో రాజధానిని కాపురం కోసం పెట్టాడా? అని ప్రశ్నించారు. అమరావతి రాజధాని అయితే చంద్రబాబు కాపురం హైదరాబాద్‌లో ఎందుకు పెట్టారన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో బాధ్యతారాహిత్యంగా కొందరు మాట్లాడారు.ఈ రోజు బిడ్డింగ్‌తో ఆ విషయం స్పష్టమైందన్నారు.మేము ఈ విషయంపై చాలా స్పష్టంగా మాట్లా డామన్నారు.స్టీల్‌ప్లాంట్ కేంద్రం ఆధీనంలోనే ఉండాలని చెప్తున్నామన్నారు.చంద్రబాబు అధికారంలోకి వస్తానని కలలు కంటున్నాడన్నారు.అదిజరిగే పనికాదన్నారు.విద్యార్థులకు రాగి జావా నిలిపివేసామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం యథా తథంగా జరుగుతుందన్నారు.ఇప్పుడు ఒంటిపూట బడులు, పరీక్షలు జరుగు తున్నందున రాగిజావ బదులుగా టిక్కిలు ఇస్తున్నామన్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం కాగానే యథావిధిగా రాగిజావ ఇస్తామన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం లేదు..

≫ ట్రస్టు అధికారులు ప్రకటించారు,ఆరోగ్య శ్రీ పరిధిలో అన్ని సంక్లిష్టవ్యాధులకు ఉచితంగా సేవలు అందుతాయన్నారు,ఇందుకు సంబంధించి నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని ట్రస్టు ప్రకటించింది.క్యాన్సర్‌తో సహా అన్ని సంక్లిష్ట వ్యాధులకు అవసరాన్ని అనుసరించి అపరిమిత సేవలుంటాయని తెలిపింది.ఆరోగ్యశ్రీ సేవలు విషయంలో ఎవ్వరు ఎటువంటి అపోహాలు పెట్టుకోవాల్సిన పనిలేదన్నారు.ఆరోగ్యశ్రీసేవలను నిలిపివేస్తున్నట్లు నెట్‌వర్క్ ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యం ట్రస్టుకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని అధికారులు తెలిపారు.మీడియాను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుద్రోవ పట్టించారని ట్రస్టు అభిప్రాయపడింది. ఆరోగ్యశ్రీసేవల విషయంలో ఆరోగ్య మిత్రలు అన్ని విధాలుగా సహకారం అందిస్తారని తెలిపారు.

### వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** కుటుంబ సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** పనివత్తిడి ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలుంటాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగంలో ఒడిదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. ఓర్పుతో ఉండండి.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** హోల్‌సేల్ వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/04/23

| DAY - SINGAM SERIES Dr No:183 | DAY - KUIL SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.100000/- 884148 | 1st Prize Rs.100000/- 435124 |
| 2nd Prize Rs.7000/- 47982 | 2nd Prize Rs.7000/- 75765 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04037 12616 27854 40970 63636 | 12049 51349 58974 59924 61108 |
| 65312 72020 80939 81334 96824 | 74079 81740 91955 94176 98756 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1159 1943 2367 2532 3261 5128 6077 | 0369 2133 2491 2773 5636 5731 8730 |
| 7521 9225 9307 | 9538 9583 9705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0484 0549 0700 0992 1011 2539 2952 | 1708 2521 4297 4594 4846 5200 5596 |
| 2971 3238 7352 | 6977 7694 9347 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1055 1844 2907 4536 6020 8405 | 0106 1666 3203 4909 6182 8326 9226 |
| 0019 1248 1895 2961 4611 6073 8408 | 0129 1761 3204 5122 6210 8406 9251 |
| 0027 1303 2018 3056 4615 6625 8779 | 0196 1881 3243 5309 6305 8471 9441 |
| 0133 1385 2100 3377 4711 6838 8815 | 0499 1909 3253 5382 6425 8592 9485 |
| 0255 1421 2102 3378 4731 7098 8838 | 0544 2359 3339 5387 6466 8701 9507 |
| 0377 1429 2238 3404 4966 7138 9025 | 0665 2383 3371 5432 6564 8707 9543 |
| 0380 1490 2284 3453 5041 7242 9255 | 0736 2489 3449 5642 6621 8721 9556 |
| 0470 1492 2286 3561 5045 7419 9514 | 0774 2711 3500 5817 7039 8728 9593 |
| 0472 1515 2442 3593 5181 7535 9547 | 0779 2718 3594 5825 7210 8734 9603 |
| 0514 1525 2480 3617 5614 7585 9858 | 1128 2771 3612 5902 7456 8768 9779 |
| 0599 1593 2543 4015 5643 7588 | 1198 2851 3780 5966 7615 8892 |
| 0713 1630 2680 4247 5659 7868 | 1217 2889 3859 5981 7641 8952 |
| 0761 1697 2712 4252 5705 7919 | 1239 2994 3990 6010 7749 8999 |
| 0802 1741 2751 4292 5873 8002 | 1261 3003 4275 6013 7922 9030 |
| 0890 1807 2855 4337 5948 8024 | 1533 3021 4557 6049 7970 9203 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/04/23

| DAY - ROSA SERIES Dr No:183 | DAY - DEAR SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.100000/- 776836 | 1st Prize Rs.100000/- 528179 |
| 2nd Prize Rs.7000/- 67541 | 2nd Prize Rs.7000/- 46502 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08379 10407 17424 18700 27918 | 02221 11944 16231 16312 18333 |
| 39309 55234 66692 67048 95446 | 27756 38476 46125 78938 98216 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0103 0357 1032 2672 3681 4387 4833 | 0784 1876 3187 4650 5210 6320 6597 |
| 5215 7563 7686 | 6874 8155 9119 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0086 0832 1555 2081 4617 5996 6519 | 1383 1984 4533 4841 5043 6403 7247 |
| 7613 7970 8805 | 8351 8583 8661 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0165 1921 3063 4881 6425 7264 8935 | 0083 1799 3299 4569 5856 7380 8911 |
| 0209 2019 3199 4999 6606 7281 9063 | 0106 1860 3424 4613 5882 7571 8981 |
| 0320 2095 3282 5063 6682 7503 9322 | 0114 1913 3579 4680 5908 7699 9242 |
| 0363 2114 3395 5064 6715 7697 9487 | 0239 1948 3608 4781 6015 7783 9277 |
| 0472 2294 3654 5202 6722 7886 9695 | 0334 1971 3677 4810 6189 7833 9670 |
| 0538 2326 3750 5269 6738 7933 9714 | 0349 2235 3682 5032 6419 8153 9692 |
| 0546 2413 3926 5270 6753 8034 9763 | 0411 2308 3739 5074 6447 8227 9731 |
| 0571 2473 3934 5276 6817 8240 9808 | 0427 2421 3908 5196 6492 8454 9790 |
| 1173 2493 3977 5581 6822 8259 9884 | 0507 2424 3924 5435 6495 8522 9812 |
| 1380 2556 4050 5599 6837 8467 9936 | 0837 2565 4010 5488 6626 8652 9884 |
| 1383 2703 4202 5679 6840 8494 | 1009 2576 4147 5528 6897 8746 |
| 1511 2809 4259 5735 6917 8537 | 1333 2651 4304 5623 6909 8773 |
| 1580 2879 4579 6133 6979 8562 | 1428 2668 4363 5666 6976 8789 |
| 1634 3013 4696 6140 7045 8637 | 1626 3175 4399 5738 6983 8820 |
| 1763 3046 4732 6289 7181 8823 | 1683 3190 4463 5785 7038 8884 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/04/23

| DAY - THANGAM SERIES Dr No:183 | DAY - VAIRAM SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.100000/- 694985 | 1st Prize Rs.50000/- 133323 |
| 2nd Prize Rs.7000/- 21909 | 2nd Prize Rs.7000/- 44645 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00516 14505 14606 16260 63044 | 05622 06147 18638 18699 34089 |
| 65656 78498 81974 86686 89071 | 68444 78864 81437 81778 94365 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0762 1053 2475 4117 4236 4966 5878 | 0010 1183 1399 1860 2015 2079 2191 |
| 6248 9039 9447 | 4400 7846 9112 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0084 0971 1777 2675 3919 6822 7306 | 1341 1590 2120 2319 3286 3591 6416 |
| 7739 8003 8681 | 7321 7687 9704 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0172 1955 3168 5019 6410 7523 8867 | 0017 0906 1919 3526 6103 7711 9085 |
| 0204 1992 3217 5097 6429 7728 8975 | 0176 0931 1920 3831 6182 7724 9313 |
| 0223 2024 3309 5125 6593 7900 8990 | 0224 0942 2023 3833 6239 7728 9707 |
| 0269 2151 3383 5213 6642 7936 9087 | 0341 0988 2304 3876 6516 7788 9778 |
| 0400 2188 3443 5235 6685 7997 9094 | 0361 1328 2537 4235 6536 7943 9787 |
| 0533 2189 3559 5749 6746 8154 9096 | 0455 1397 2676 4377 6587 7949 9811 |
| 0728 2431 3718 5874 6880 8165 9160 | 0558 1460 2680 4447 6696 8124 9828 |
| 1071 2479 3852 5962 6953 8182 9691 | 0563 1528 2681 4601 6753 8240 9842 |
| 1212 2544 3899 5971 7105 8221 9848 | 0575 1548 2852 4637 7056 8311 9929 |
| 1281 2762 3917 6004 7115 8239 9850 | 0607 1628 3185 4713 7205 8609 9987 |
| 1445 2965 4327 6033 7116 8247 | 0662 1641 3209 5073 7258 8626 |
| 1459 3006 4413 6281 7190 8294 | 0747 1692 3215 5130 7539 8691 |
| 1690 3052 4424 6288 7292 8333 | 0819 1786 3380 5479 7543 8732 |
| 1733 3157 4680 6346 7334 8494 | 0872 1790 3434 5523 7602 8827 |
| 1935 3163 5016 6407 7402 8862 | 0895 1852 3514 5995 7693 9046 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:183 | DAY - MANI SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.50000/- 356558 | 1st Prize Rs.50000/- 538825 |
| 2nd Prize Rs.7000/- 11021 | 2nd Prize Rs.7000/- 83871 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08374 17684 42095 53773 57539 | 04522 30453 44309 48798 57083 |
| 58908 60054 66606 82454 82883 | 61748 74838 77756 85421 92007 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0096 0127 1208 1622 3108 3528 5152 | 1865 2362 3438 5105 5651 5713 6916 |
| 6770 7404 7432 | 7446 7512 9239 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0797 1598 1891 2636 2786 3872 3975 | 0349 0403 1323 1693 2658 3119 3299 |
| 5121 5228 8690 | 5620 8716 9923 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0216 1326 3086 4914 6421 7528 9035 | 0006 1474 2765 4166 5311 6559 8391 |
| 0349 1420 3164 4946 6462 7674 9309 | 0100 1525 2785 4218 5318 6655 8568 |
| 0392 1501 3172 5018 6559 7750 9361 | 0243 1657 2803 4262 5396 6865 8918 |
| 0403 1926 3192 5401 6589 7866 9493 | 0248 1740 2828 4330 5405 6946 8976 |
| 0442 2061 3378 5487 6656 7887 9511 | 0317 1764 2912 4389 5504 7343 9074 |
| 0453 2067 3443 5757 6695 8024 9646 | 0449 1936 2917 4394 5597 7492 9102 |
| 0466 2093 3661 5796 6744 8061 9692 | 0457 2024 3008 4480 5673 7501 9131 |
| 0474 2197 3711 5907 6961 8167 9735 | 0577 2135 3074 4521 5712 7785 9182 |
| 0642 2219 3876 5974 7027 8216 9794 | 0578 2275 3153 4644 5714 7960 9342 |
| 0703 2221 3891 6138 7047 8272 9853 | 0943 2289 3284 4705 5778 8139 9833 |
| 0847 2496 4052 6161 7148 8385 | 0948 2382 3294 4729 5868 8155 |
| 0851 2654 4169 6261 7309 8423 | 1107 2454 3500 4768 6169 8217 |
| 1086 2743 4360 6372 7310 8629 | 1149 2615 3512 5031 6335 8252 |
| 1149 2913 4765 6406 7403 8793 | 1267 2724 3671 5129 6466 8341 |
| 1255 2935 4793 6407 7490 9030 | 1328 2753 3898 5212 6484 8347 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/04/23

| DAY - KUMARAN SERIES Dr No:183 | DAY - VISHNU SERIES Dr No:183 |
|---|---|
| 1st Prize Rs.50000/- 826313 | 1st Prize Rs.50000/- 335675 |
| 2nd Prize Rs.7000/- 73720 | 2nd Prize Rs.7000/- 47839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20389 21849 42602 43776 50108 | 05407 22607 26062 29144 35936 |
| 68112 68983 79341 84065 99846 | 43931 50741 69034 77280 78972 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0791 1683 2410 2431 5464 6439 7211 | 0166 0777 0853 1749 2783 4789 5512 |
| 8735 9236 9962 | 5630 6379 7385 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0181 0195 2692 3241 4385 4411 4693 | 1723 3489 4913 5059 6295 7116 8464 |
| 6653 9245 9571 | 9068 9624 9810 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1525 3026 4331 6278 7664 9139 | 0056 1132 3202 4959 6139 7818 9166 |
| 0102 1644 3111 4365 6432 7703 9159 | 0097 1139 3205 4970 6303 7868 9279 |
| 0114 1753 3161 4666 6488 7806 9443 | 0133 1271 3316 5071 6381 8094 9542 |
| 0308 1756 3189 4687 6756 7825 9536 | 0187 1312 3322 5111 6383 8129 9627 |
| 0441 1802 3487 4816 6919 7835 9640 | 0264 1364 3492 5261 6979 8132 9700 |
| 0487 1804 3501 4924 6925 7993 9681 | 0350 1954 3510 5389 7006 8162 9704 |
| 0549 1826 3557 4973 7176 8106 9707 | 0518 2134 3592 5415 7016 8207 9746 |
| 0552 2261 3733 5042 7190 8214 9722 | 0523 2307 3626 5462 7184 8424 9786 |
| 0716 2472 3788 5292 7240 8217 9782 | 0544 2439 3682 5498 7193 8522 9924 |
| 0981 2572 3802 5319 7288 8432 9890 | 0581 2475 3735 5506 7236 8603 9960 |
| 1143 2580 3820 5427 7304 8724 | 0610 2674 3736 5562 7326 8663 |
| 1197 2631 4089 5753 7367 8756 | 0864 2738 3935 5713 7488 8724 |
| 1299 2709 4136 5898 7438 8794 | 0876 3027 4220 5797 7515 8823 |
| 1388 2728 4230 5967 7522 8884 | 0917 3079 4510 5818 7531 8912 |
| 1524 2920 4285 6082 7653 9024 | 1098 3103 4956 6121 7674 9098 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/04/23

| SWARNALAXMI SERIES Dr No:183 | DAY - LION SERIES Dr No:42 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948645 | 1st Prize Rs.50000/- 725999 |
| 2nd Prize Rs.7000/- 72300 | 2nd Prize Rs.7000/- 93991 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15504 26440 37617 37930 48138 | 14743 25109 25586 36603 47204 |
| 59301 61234 72743 83625 94532 | 58368 69767 71711 82645 82966 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0118 1847 2359 2608 2893 2960 3972 | 0380 1983 2889 3482 4173 4386 4826 |
| 5785 5893 9805 | 5650 8168 9068 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0263 0730 2776 3620 4264 5434 6039 | 0427 1433 2535 3717 4624 4673 6595 |
| 6270 7293 9467 | 6983 7429 8013 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1670 3253 4684 6236 7811 9256 | 0076 1102 3341 5189 6234 7531 9180 |
| 0171 1842 3466 4696 6335 7916 9304 | 0156 1128 3606 5240 6310 7648 9201 |
| 0247 1898 3641 4774 6399 8063 9305 | 0245 1475 3772 5266 6355 7747 9285 |
| 0306 2034 3697 4902 6447 8069 9399 | 0274 1596 3821 5349 6626 7937 9408 |
| 0309 2152 3714 4976 6573 8123 9461 | 0287 1680 3849 5480 6669 7983 9478 |
| 0328 2164 3860 5129 6582 8152 9714 | 0362 1889 4121 5500 6828 8094 9493 |
| 0512 2256 3968 5178 6603 8159 9729 | 0394 2294 4236 5501 6909 8172 9781 |
| 0599 2439 4077 5192 6655 8394 9799 | 0445 2312 4357 5539 7067 8174 9856 |
| 0619 2605 4116 5378 6657 8723 9866 | 0550 2414 4358 5554 7108 8451 9918 |
| 0773 2685 4152 5421 6689 8987 9918 | 0621 2482 4381 5569 7192 8584 9953 |
| 0957 2998 4355 5651 6851 9028 | 0647 2933 4395 5644 7207 8746 |
| 0968 3032 4392 5854 6927 9067 | 0728 3034 4586 5675 7330 8841 |
| 1165 3033 4541 6062 6936 9137 | 0812 3074 4628 5757 7343 8888 |
| 1224 3148 4563 6072 7221 9201 | 0923 3171 5131 6189 7411 9052 |
| 1325 3174 4683 6235 7720 9211 | 1023 3282 5147 6228 7419 9133 |



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న: మాజీమంత్రి గొల్లపల్లి

**మల్కిపురం ఏప్రిల్ 22 ప్రభాత వార్త :** జియా ఉద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా మల్కిపురం లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భం గ గొల్లపల్లి మాట్లాడుతూ రంజాన్ మాసమంతా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉంటారని గొల్లపల్లి అన్నారు ఈ కార్యక్రమంలో అడబాల సాయి, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని,జంపన సత్యనారాయణ రాజు, పిండి సత్యనారాయణ, బొక్కా గోవింద్, మహమ్మద్ భాషా, గుత్తుల ఉమా, అడబాల నాని, అల్లూరి వెంకతరమరాజు, అల్లూరి శరత్ రాజు, చిటికెల వెంకన్న, బొక్కా పృద్వి తదితరులు ఉన్నారు

## వసంతకుమార్ నిస్వార్ధ ప్రజాసేవకుడు



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** కామ్రేడ్ వసంత కుమార్ గత 35 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంఘాల్లో పనిచేసి నిస్వార్ధ ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందారని, అటువంటి ప్రజా సేవకుడు మృతి చెందడం ఎంతో బాధాకరమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన వసంత కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కూలీల పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. విద్యార్థి ఉద్యమానికి బాధ్యుడు ఎవరు లేకపోతే వసంత కుమార్ ద్వారానే అమలాపురంలో ఎస్ఎఫ్ఐని ప్రారంభించామని వివరించారు. వసంత్ కుమార్ మృతి ఎప్పటికీ తీరని లోటన్నారు. రాజశేఖర్,రమణి జడ్పిటిసి పందిరి శ్రీహరి రాంగోపాల్, పినిపే జయరాజు, సరెళ్ళ రామకృష్ణ, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఆర్పే నాయకుడు, టేకుమూడి ఈశ్వర రావు, జివి రమణ ,బొంతు రమణ, కారెం వెంకటేశ్వరరావు తదితరులు వసంత కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



## చాంబర్స్ భవనం స్థలంకు మంత్రికి వినతిపత్రం

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం శనివారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నిర్మాణం నకు ప్రభుత్వం నుండి స్థలం ఇప్పించమని కోరుతూ మంత్రి విశ్వరూప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు అల్లాడి స్వామినాయుడు, గౌరవ వ్యవస్థాపకులు గోకరకొండ హరిబాబు, అధ్యక్షులు భోణం సత్య వర ప్రసాద్, గౌరవ కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి, గౌరవ సలహాదారు వాసన పుల్లయ్య నాయుడు, కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్, కోశాదికారి దొమ్మేటి సాయిబాబు, నల్లా పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జానకీయమ్మ సత్రం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రావులపాలెం, ఏప్రిల్ 22 (ప్రభాత వార్త) :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలోని శ్రీ ఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ప్రస్తుత వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు సత్రం వద్ద ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సత్రం ఈవో మీసాల రాధాకృష్ణ తెలిపారు. చలివేంద్రం ప్రారంభించి పలువురు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గంధం అన్నవరం, గ్రామ పెద్దలు, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వాడపల్లి వెంకన్న దేవస్థానానికి భారీ విరాళం

**• అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేసిన పి.ఆర్.ఆర్ డెవలపర్స్**

**ఆత్రేయపురం :** కోనసీమ తిరుమలగా ఖ్యాతి గాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్నదాన సత్రం నిర్మాణానికి పి.ఆర్.ఆర్ డెవలపర్స్ సంస్థ యాజమాన్యం రూ. 10లక్షలు విరాళాన్ని అందజేసింది. శనివారం సంస్థ అధినేత పాతపాటి రామాంజనేయరాజు, లక్ష్మీ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సంస్థ తరపున వారు ఈ విరాళాన్ని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా ఆలయ అధికారులకు అందజేసారు. ఇటీవలే వాడపల్లి వెంకన్న సన్నిధిలో సుమారు రూ.5 కోట్లతో నిధులతో అన్నదాన సత్రం నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో స్థిరపడిన ఆత్రేయపురం వాసి, పి.అర్.ఆర్ డెవలపర్స్ అధినేత పాతపాటి రామాంజనేయ రాజు తమ వంతు విరాళాన్ని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తమ సొంత ప్రాంతం ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి వెంకన్న సన్నిధిలో అన్నదాన సత్రం నిర్మిస్తున్నారని తెలుసుకుని



రామాంజనేయరాజు తమ వంతుగా రూ.10 లక్షలు విరాళాన్ని స్వయంగా అందజేయడం అభినందనీయం అన్నారు. దాతలకు స్వామి వారి చిత్ర పటం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరువర్గాల దాడి సంఘటనపై డిఎస్పి విచారణ..

**ఒమ్మంగి-రాచపల్లి లలో పోలీస్ బందోబస్తు..**

**ప్రత్తిపాడు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలోని ఒక దళిత వ్యక్తిని గాయపరిచరాని రాచపల్లి గ్రామంలో ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షులు ఏనుగు శ్రీను కార్యాలయం గాని ఇంటిపేరు దాడి చేసిన సంఘటన అందరికీ విధితమే.. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్ బాబు పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, కిర్లంపూడి, సబ్ ఇన్స్పెక్టర్లు ఎం. పవన్ కుమార్, సతీష్, శోభన్ కుమార్, రఘునాథరావు, మరియు డివిజన్ పరిధిలోని పలువురు ఎస్సైలు సిబ్బంది భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించారు. ఈ నేపద్యంలో సంఘటనా స్థలానికి పెద్దాపురం డిఎస్పి సుంకర మురళీమోహన్ సందర్శించారు. ఫిర్యాదుల పట్ల వొమ్మంగి శివారు క్వారీ రోడ్ లో జరిగిన సంఘటన పట్ల గాయపడిన వ్యక్తి స్టేట్మెంట్ తీసుకొని ఆ ప్రాంతంలో జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు దళితులకు న్యాయం చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు ఏనుగు శ్రీను కార్యాలయ దాడి ఘటన పట్ల




పరిశీలించారు రెండు వర్గాల ఫిర్యాదులను స్వీకరించారు. వీటిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణలో జరిగిన సంఘటన పట్ల కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఎస్పి వెంట సిఐ కే.కిషోర్ బాబు, ఎస్సైలు ఎం పవన్ కుమార్, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు పై దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: నల్లమిల్లి

**అనపర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న యర్రగు%శీ%డపాలెం పర్యటనలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు సాక్షాత్తు మంత్రి అడ్డంకులు సృష్టించడం, రాళ్ల దాడి చేయడం , పోలీసులే దానికి ప్రోత్సహం అందించడం చూస్తుంటే రాష్ట్రంలో అటవీక రాజ్యం రాజ్యమేలుతోంది అనడానికి నిదర్శమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ, సాక్షాత్తు ఒక మంత్రి రోడ్ పైన బైఠాయించడం, చొక్క విప్పి సవాల్ విసరడం ఏవిధమైన స%శీ%కేతలు ఇస్తున్నాయనేది ప్రజానిక%శీ% అర్థం చేసుకోవాలని , జెడ్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు నాయుడు పర్యటనకు అడ్డుకోవడం అనేది చాలా ఖండించాల్సిన విషయమన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 17న అనపర్తి లో చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకుని, పోలీస్ వాహనాలు అడ్డు పెట్టడం, సాక్షాత్తు పోలీస్ కానిస్టేబుల్స్ ను రోడ్ పై కూర్చోపెట్టడం వంటి వింత పోకడలు చూశామని, అనపర్తి కార్యకర్తల తెగువ చంద్రబాబు నాయుడు దైర్యం, మొక్కవోని దీక్షతో ఆ రోజు కార్యక్రమం విజయవంతంగ జరిగిందన్నారు. పోలీసులు ఎటువంటి భద్రత చర్యలు తీసుకోకుండా పూర్తిగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ భద్రత కల్పించాల్సిన పరిస్థితి కల్పించడం ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన కు అద్దం



పడుతోందని అన్నారు. అదే విధంగా మరి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసినా, వాటిని అధిగమించి నిన్నటి రోజు వెయ్య కిలోమీటర్లు పూర్తి చేసారని తెలిపారు. ప్రజలను కలుసుకోవాలని, ప్రజాలతో మమేకం కావాలి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని పర్యటన లు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి ఈ విధంగా ఇబ్బందులు సృష్టించడం చాలా దుర్మార్గమైన విషయం. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు ఈ సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవాదానరెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు,మాజీ ఎంపీటీసీ ఓగిరెడ్డి రాధ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం ఏప్రిల్ 22 ప్రభాత వార్త :** మండలం కేంద్రంలో గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన జట్ల సుబ్బారావు గోకవరం వైస్సార్సీపీ గృహసారధి అయిన అవుల సీతయ్య ఇటీవలే ఇద్దరూ స్వర్గస్తులైనారు. వారి కుటుంబాలను పమర్శించిన వారి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే అదే గ్రామానికి చెందిన వెలిశెట్టి శివకి పుట్టి మూగ, చెవుడుతో పుట్టిన అబ్బాయికి 5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆపరేషన్ చేయించిన శాసనసభ్యులు ఇటివలే ఈ అబ్బాయికి శాస్త్ర చికిత్స చేశారు. బాబు ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. బాబుకి ఎటువంటి సహాయం కావాలన్నా నాకు తెలియపరచాలని కోరారు.. వెదురుపాక గ్రామానికి చెందిన



మామిడి పవన్ ఇటీవల కోరుకొండ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన శాసనసభ్యులు వైసీపీ నాయకులుగుమ్మళ్ల దొడ్డి గ్రామానికి చెందిన సత్యం చక్రం భార్య ఇటీవలే మరణించడం జరిగింది.వారికుటుం బసభ్యులను పరమర్శించారు అచ్చుతాపురం గ్రామానికి చెందిన అధికారి బుజ్జి అమ్మమ్మ ఇటీవలే మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ పరామర్శన కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల కన్వీనర్ పాట రాంబా బు హాస్పటల్ చైర్మన్ కర్రి సూరా రెడ్డి ఎంపిటిసి లో వార్డ్ నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

**ఆత్రేయపురం, ఫిబ్రవరి ( ప్రభాతవార్త) :** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే విశ్వాసంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. కాలినడకన వచ్చి దర్శించుకుంటామని మొక్కుకున్న భక్తులు శుక్రవారం రాత్రికే ఆలయానికి చేరుకుని శనివారం వేకువ జామునుంచి ఆలయం వద్ద స్వామి దర్శనానికి బారులు తీరారు. ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలు అందజేసారు. శనివారం ప్రత్యేక దర్శనం ద్వారా రూ.15,95,600, అన్నప్రసాద విరాళాల ద్వారా రూ.2,37,927, సేవల ద్వారా రూ.25,750, లడ్డూ విక్రయాల ద్వారా రూ.3,96,255, విరాళాల ద్వారా రూ.4,546, వెరసి రూ.22,60,078 ఆదాయం వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్యపై కేసు నమోదు

**కొత్తపేట, ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త) :** వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఎస్సై మణికుమార్ తెలిపిన వివరాల ప్రకారం డి. రావులపాలెంకి చెందిన నల్లా దుర్గ భవాని అనే మహిళ వివాహానికి హాజరయ్యేందుకు కొత్తపేట మండలం వానపల్లి గ్రామం వచ్చి అదే గ్రామంలోని పుట్టింట్లో ఉంటుంది. ఆమె కుమారుడు అల్లరి చేస్తున్నాడని మందలించింది. అయితే దీనిపై భవానిని ఆమె తల్లి మందలించడంతో



మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మణికుమార్ తెలిపారు.

## యానాంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**యానం ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో నెలవంకతో ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాస ఉపవాసదీక్షల అనంతరం యానాంలో రంజాన్ పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చారిత్రక జామియా మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అదేవిధంగా కోన వెంకటరత్నం నగర్ మజీద్ ఎ కూబా లో సైతం ప్రత్యేక ప్రార్థనలకు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ముస్లిం సోదరులు పరస్పరం ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ పట్టణపరిధిలో ఉత్సాహంగా తిరిగారు. రంజాన్ను పురస్కరించుకుని స్థానిక జామియా మసీదుతో పాటు ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ఇమామ్ ఎమీ యజ్ఞాని రంజాన్ పర్వదిన ప్రాధాన్యతను వివరించారు. అదేవిధంగా మజీద్ ఎ కూబాలో ఇమామ్ మహ్మద్ రఫీ సైతం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం గూర్చి ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం, పవిత్ర ఆచరణ తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మసీదుల అధ్యక్షులు తాజుద్దీన్ భాషా, కాలేషా తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అశోక్ శుభాకాంక్షలు... రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని పేర్కొన్నారు.



# వచ్చే రోజుల్లో తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు

దేశంలో విచిత్ర వాతావరణం నెలకొంది. ఓవైపు మండిపోతున్న ఎండలు,వేడిగాలులు, మరోవైపు విపరీతమైన మంచు కురుస్తుండడం, ఇంకోవైపు అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. సాధారణం కంటే మించి 45 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్,ఒడిశా,సిక్కిం,జార్ఖండ్, పంజాబ్, హరియాణా,ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలుక్రమేపీ పెరిగిఎండలు ఠారెత్తిస్తున్నాయి. ప్రజలు 10గంటలకు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు.ఉష్ణోగ్రతల్లో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి.వడదెబ్బకు పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.కానీ ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన మంచుకురుస్తోంది. బద్రీనాథ్ ఆలయ పరిసరాలన్నీ మంచుతో కప్పబడ్డాయి.బద్రీనాథ్ దేవాలయం దగ్గరమంచు దుప్పటిపరుచుకుంది.ఇక్కడ ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీలసెల్సియస్‌కు పడిపోవడం విశేషం.అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పగలువిపరీతమైన ఎండలు కాస్తుండగా, సాయంత్రం అయ్యేసరికి మబ్బులు పట్టి అకాలవర్షాలు కురుస్తున్నాయి.ఇటువంటి భిన్నమైనవాతావరణ పరిస్థితులమధ్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.దక్షిణభారతంలోనిఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో భానుడిప్రతాపం కొనసాగుతోంది. దేశరాజధాని ఢిల్లీలోవరుసగా సాధారణంకంటే కనీసం5డిగ్రీలు ఎక్కువగాఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇది ఇలాఉండగా, తూర్పు, వాయువ్య భారతదేశంలో వచ్చే నాలుగురోజుల్లోన వడగాలులు వీచేఅవకాశాలున్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది.భారత్‌లో ఈనెల చివరివారం, మే,జూన్ నెలల్లో ఎండలు తీవ్రస్థాయిలో ఉండనున్నాయి.పోనుపోను వడగాల్పులు ఎక్కువరోజులు విరుచుకుపడతాయని, దానివల్ల నగరాలు ఉష్ణద్వీపాలుగా మారనున్నాయని వాతావరణశాఖ ప్రకటించింది.

**సిహెచ్ వి వి రఘుబాబు**

పసిఫిక్ మహాసముద్రంలో లానినా ప్రభావం తగ్గి ఎల్‌నినో మొదలుకావడంతో ఈ ఏడాది వేసవి ప్రతాపం మరింత తీవ్రం కానుంది. తూర్పు, మధ్య రాష్ట్రాల్లో అధిక వేడిగాలుల రోజులు ఎక్కువగా ఉంటాయి. ఇందువల్ల అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది. దక్షిణ,వాయువ్య,ఉత్తర, తూర్పు భారత్‌ల్లోనూ సాధారణ స్థాయిని మించి ఉష్ణోగ్రతలు రికార్డుకానున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే అగ్నిగుండాల్ని తలపిస్తున్నాయి. గత 122 సంవత్సరాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన నెలగా ఈ ఏడాది నిలిచింది. 2030నాటికి దేశంలో 16 కోట్ల నుండి 20కోట్ల మంది ప్రజలు ఏటా అధిక వేడిగాలులబారిన పడతారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడిస్తోంది.దేశవ్యాప్తంగా 1990నుండి 2023 ఈనెల మొదటివారం నాటికి దాదాపు 30వేల మంది వడగాల్పుల కారణంగా మృత్యువాత పడ్డారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరిగింది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 40నుండి 45 డిగ్రీల వరకూ రికార్డవుతున్నాయి. దీంతో మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రతతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు వేడి గాలులు వీయనున్నాయి. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర తదితర ప్రాంతాలలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను వారం రోజుల పాటు మూతపడ్డాయి. ఢిల్లీలోనూ హీట్‌వేవ్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. వాతావరణ స్టేషన్లలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కనీసం ఐదారు డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40.6డిగ్రీలుగా నమోదవుతోంది.పంజాబ్, హర్యానాలో కూడా వేడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. హర్యానాలో 41.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో వేడి గాలులు వీస్తున్నాయి. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీఘడ్‌లో వేడితీవ్రత అత్యధికంగా 40 డిగ్రీలు రికార్డవుతోంది. రాజస్థాన్‌లోని చురులో అత్యధికంగా 42.2 డిగ్రీలు, బన్స్వారాలో 42.1 డిగ్రీలు, కరౌలీలో 41.4డిగ్రీలు, అల్వార్‌లో 41.9డిగ్రీలు,కోటాలో 41.3 డిగ్రీలు చొప్పున ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి.మరోపక్క హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. మంచు వర్షాలు, శీతల గాలులు వీస్తున్నాయి. చమోలి జిల్లాలోని బద్రీనాథ్‌లో మంచు భారీగా కరుస్తోంది.



దీంతో ఆయా ప్రాంతాలన్నీ గడ్డకట్టిపోతున్నాయి. చమోలి జిల్లాతోపాటు, జోషిమట్‌లోని ఎత్తైన పర్వతశ్రేణులు, బద్రీనాథ్ ఆలయ ప్రాంతాలు మంచు దుప్పటితో కప్పబడ్డాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పర్వతశిఖరాల్లోనూ మంచు విపరీతంగా కురుస్తోంది.అయితే దిగువప్రాంతాల్లో అడపాదడపా కురుస్తున్న వర్షాలు రాబోయే చార్‌ధామ్ యాత్ర సన్నాహాలకు అడ్డంకిగా మారాయి. బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలున్న చమోలి, రుద్ర ప్రయాగ్ జిల్లాల్లో మంచుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ నెల 25న భక్తుల కోసం తెరుచుకోనున్న ట్రెక్ మార్గం కూడా ప్రస్తుతం హిమపాతంతో నిండిపోయింది. ఆయా ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే రెండు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. గంగోత్రి దగ్గర శీతల వాతావరణం నెలకొంది. అటు హిమాచల్‌ప్రదేశ్‌లోని లహోల్ స్పితి జిల్లాలో నాలుగు అంగుళాల మేర మంచు పేరుకుపోయింది. మంచు దుప్పటి కప్పేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.ఈపరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగేఅవకాశంఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం చోటు చేసుకుంటోంది.ఉదయం నుండి విపరీతంగా ఎండకాస్తే సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మబ్బులుపట్టేసి జోరున వర్షం కురుస్తుంది. తెలంగాణలో వాతావరణం ఏ క్షణాన ఎలా మారుతోందనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు. మొన్నటి దాకా ఎండలు పెరుగుతూ ఉండగా,రెండు రోజులనుండి వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉన్నట్టుండి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తున్నది. నాలుగైదు రోజులుగా ఇదే పరిస్థితి. ఇదే సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కవ నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41 నుండి 45 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత వల్ల ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 4గంటల మధ్య బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. రంగారెడ్డి,వికారాబాద్, మెదక్, సిద్దిపేట్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లోన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కొన్ని చోట్ల వడగళ్ల వానలు కురుస్తున్నాయి.హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల వడగళ్లు పడ్డాయి. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో అత్యధికంగా 2 సెంటీమీటర్లు, మంచిర్యాలలో ఒక సెంటీమీటరు, హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లిలో గరిష్టంగా 1.8 సెంటీమీటర్లు,బహదూర్‌పురలో 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇదే సమయంలో గరిష్టంగా భూపాలపల్లి జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. నిర్మల్, ఖమ్మం, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో 43.9డిగ్రీలు, జగిత్యాలజిల్లా రాఘవ పేట్‌లో 43.8 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా కొమ్మరలో 43.3డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిటిలో 43.2 డిగ్రీలు, భోరజ్‌లో 43.1డిగ్రీలు, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 43.1డిగ్రీలు, హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్‌లో 39.8 డిగ్రీలు ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు సాధారణం కన్నా 3 నుండి 5డిగ్రీలవరకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశంఉందని మేనెలలో అయితే 44 నుండి 47 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా ఎండలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.ఉదయం 9 గంటలకే సూర్యుడు భగభగమంటూ మండిపోతున్నాడు. ఎండలు విపరీతం అయ్యి, వేడి గాలులు వీస్తున్నాయి. ఈ మధ్య అత్యధికంగా ప్రకాశం జిల్లా జువ్విగుంటలో 44డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఒక్కప్రకాశం జిల్లానేకాదుకోస్తాంధ్ర వ్యాప్తంగా,రాయలసీమ జిల్లాలతో పాటుగా, తూర్పు తెలంగాణలో వేడి బాగా పెరిగింది. చాలాచోట్ల 43డిగ్రీలకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతోంది. ఇది ఇలాఉండగా, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం దట్టంగా మంచుఅలుముకుంటోంది. దీంతో ఇది శీతాకాలమా లేక వేసవి కాలమా అన్న డైలమాలో పడ్డారు. మంచు కమ్మేయడంతో నరసాపురం-సఖినేటిపల్లి రేవు మధ్యరాకపోకలు తరచూ నిలిచిపోతున్నాయి. జాతీయ రహదారిపై కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. పాలకొల్లు, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో ఉదయం 5.30 నుండి 8 గంటల వరకూ మంచుతో నిండిపోతుంది. లైట్లువేసుకుని వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే ప్రాంతంలో 10 గంటలు దాటిన తర్వాతనుండి భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.వేడిగాలులు వీయడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. దీనికి తగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దాని దక్షిణకోస్తా ప్రాంతాల్లో వేడిగాలులువీచే అవకాశంఉందని వాతావరణశాఖ తెలిపింది.ముఖ్యంగాశ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా,ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు,పల్నాడు జిల్లాలకు హీట్‌వేవ్ హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది.ఇదేసమయంలో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలో 38 నుండి 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ●

# మరో 'మహా' డ్రామా!

మహారాష్ట్ర

మహారాష్ట్రలో తుఫాను ముందటి ప్రశాంతత నెలకొని ఉన్నదా? తాజా పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. ఎన్‌సిపిలో కీలకనేత అయిన అజిత్ పవార్ బిజెపిలో చేరబోతున్నారనీ, ఆయన నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడానికి సన్నాహాలు జరుగుతున్నాయనీ ఇటీవల వ్యాపించిన కొన్ని ఊహాగానాలు మహారాష్ట్రలోనేగాక దేశ రాజకీయాలలో సైతం పెనుసంచలనమే సృష్టించినా, హఠాత్తుగా చల్లబడ్డాయి. అయితే అనుకోకుండా సమాచారం బహిర్గతం కావడం, వ్యూహాలు బయటకు పొక్కడంతో తాత్కాలికంగా ఆ ప్రయత్నాలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఎన్‌సిపి అధినేత, మరాఠా యోధుడైన శరద్‌పవార్ ఈ వ్యవహారంలో అంత 'సీరియస్'గా కనిపించకపోవడం కూడా అందరిలో అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది. అజిత్ బిజెపిలోకి వస్తారనే సమాచారం వ్యాపించిన వెంటనే ముఖ్యమంత్రి షిండే కూడా కొంచెం తడబడినట్లు కనిపించింది. తాను ముఖ్యమంత్రి కావడానికి శివసేనలోనే చీలికతెచ్చిన నేతగా షిండే కొంత అపఖ్యాతి గతంలోనే మూటకట్టుకున్నారు. అయినా కానీ ముఖ్యమంత్రి పదవిదక్కింది, అదేచాలు అనుకొని సంతృప్తిగా ఉన్న సమయంలో అజిత్ రూపంలో ముంచుకొస్తున్న తుఫాను ఆయన్ని మరింతగా కలవరపరచింది. అందుకే ఆ తడబాటు. అజిత్ నిజంగా బిజెపిలో చేరితే ముఖ్యమంత్రి పదవి తన నుంచి జారిపోయి ఆయన ఒడిలోపడుతుంది. అది అందరికి తెలిసిన విషయమే.ఆ కారణంగానే షిండేలో అంత తడబాటు. శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి, ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన ఏక్‌నాథ్ షిండే, మరో 15మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడనున్నదనీ, సుప్రీంకోర్టు తీర్పు రేపో,మాపో రానున్నదనీ తెలిసిన నేపథ్యంలో ప్రభుత్వం పడిపోకుండా ఉండేందుకు బిజెపి ఎన్సీపీకి గాలం వేసిందనీ, పవార్ పార్టీలోని ఒక వర్గం దాని కోసమే ఎదురు చూస్తున్నదనీ ప్రచారమైంది. బిజెపి వేస్తున్న ఎర విషయం శరద్‌పవార్‌కు తెలుసుననీ, అజిత్‌కు

**ఎ.వి.వి ప్రసాద్**

ఆయన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయనీ కొందరు భావిస్తున్నారు. అదే నిజమైతే, శివసేన-బిజెపి ప్రభుత్వం స్థానంలో ఎన్సీపి-బిజెపి ప్రభుత్వంఏర్పటవుతుంది. థాకరేతో కలిసి కూటమిలో ఉండడం కంటె బిజెపితో చేతులు కలిపితే ఉండే ప్రయోజనం ఎక్కువే గనుక అలా జరిగినా ఆశ్చర్యపోనక్కరలేదు. అజిత్ సహా ఎన్సీపిలోని పలువురు సీనియర్ నేతలపై ఈ మధ్య సిబిఐ, ఇడి కన్ను కూడాపడింది. దేశంలో ఇప్పు దున్న పరిస్థితుల్లో ఇడి,సిబిఐ కన్నుపడిందంటే వారికి మూడినట్లే భావించాలి.అందుకే ఆ సమస్య రాకుండా పలువురు ఎన్సీపి నేతలు బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. కానీ పూర్తిగా బిజెపిలో చేరడం కంటె ఒక చీలిక వర్గంగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇస్తే ప్రభుత్వం పడిపోకుండా ఉంటుందనీ, అలా తమకు కూడా ప్రయోజనం కలుగుతుందనీ ఎన్సీపి నేతలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. బిజెపికి ఎన్సీపి మద్దతు అవసరమూ ఉంది, ఎన్సీపికి బిజెపి సహకారమూ అవసరముంది. ఉభయులు పరస్పరం ఆధారపడ్డారు గనుక ఇక చేతులు కలపడం ఒక్కటే మిగిలి ఉంది. అది ఎప్పుడు ఎలా జరుగుతుందన్నది కొద్దిరోజుల్లోనే తేలవచ్చు. శరద్‌పవార్ కూడా బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా ఈమధ్య వ్యాపించాయి. దానికి కారణం కూడా దర్యాప్తు సంస్థలే. మహారాష్ట్రలో ప్రతిపక్షాన్ని మరింత బలహీనం చేయడానికి కంకణం కట్టుకొన్న బిజెపి సందర్భానుగుణంగా ప్రయోగించే అస్త్రాలు ఏ పార్టీవారికైనా కలవరాన్నే కలిగిస్తాయి. ఇప్పుడు ఆవంతు ఎన్సీపికి రావడంతో ఆ పార్టీ నుంచి ఎవరు ఎప్పుడు జంప్ అయినా ఆశ్చర్య పోనక్కరలేదు. అది శరద్‌పవార్ అయినా, అజిత్ పవార్ అయినా ఒక్కటే. అజిత్‌పవార్ బిజెపితో చేతులు కలిపితే తాము ప్రభుత్వంలో ఉండబోమని శివసేన షిండేవర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్ ప్రకటన చేశారు గానీ దానిని ఎవరూ అంతగా పట్టించుకొన్నట్లులేదు. ప్రభుత్వంలో గాని, కూటమిలోగాని షిండే వర్గం లేకపోతే నిజానికి బిజెపికి వచ్చిన నష్టం ఏమీ లేదు. ఏదైనా నష్టం ఉంటే అది షిండేవర్గానికే. ప్రభుత్వంలో లేనిపక్షంలో షిండే పరిస్థితి చాలా బలహీనమవుతుంది. వెంటనే దర్యాప్తు సంస్థల దృష్టి కూడా పడుతుంది. దానికంటె పడుతూ లేస్తూనైనా ప్రభుత్వంలో కొనసాగడమే మంచిదనుకుంటారు. అలా అవసరం షిండేకే ఎక్కువ గనుక, ఆయన వర్గం చేసే ప్రకటనలు అంతగా ప్రభావం చూపవనే చెప్పాలి. అదానీ-మోడీ వ్యవహారంలో విపక్షాల వాదనతో శరద్‌పవార్ ఇటీవల విభేదించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. అజిత్ వర్గం ఈ నెల8న కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో జరిపిన కీలక భేటీకి శరద్‌పవార్ ఆశీస్సులు ఉన్నాయనీ,ఆయన అనుమతి లేకుండా అజిత్ ఒక్కఅడుగు కూడా ముందుకు వేయరనీ పరిశీలకులు భావిస్తున్నారు. షిండే శివసేన కంటె అజిత్ ఎన్సీపి గ్రూపువల్లే బిజెపికి ఎక్కువ లాభం గనుక పావులు అటువైపే చురుకుగా కదులుతున్నాయని కూడా తెలుస్తోంది. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు బిజెపికి కీలకం గనుక,అవి పూర్తి కాగానే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు సంభవించవచ్చని అంతా భావిస్తున్నారు. కానీ సుప్రీం కోర్టు తీర్పు ఈ లోగానే వచ్చేట్లయితే ముందుగానే ఆ పరిణామాలు కూడా సంభవించవచ్చు. ఏదిఏమైనా బిజెపి,ఎన్సీపీ పొత్తు ఖాయమనే గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వం నిలబడాలంటే అంతకంటె మార్గం లేదు. అజిత్ వర్గం బిజెపికి మద్దతు ప్రకటిస్తే మరికొన్ని రాజకీయ పరిణామాలు కూడా సంభవిస్తాయి.లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండగా, ఈ మార్పులు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తున్నాయో చూడాలి. ●



అజిత్‌పవార్

# అంతర్గత ఆధిపత్యపోరు!

సూడాన్

ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఇపుడు తిరుగుబాటు జ్వాలలు రగిలిపోతున్నాయి. ప్రభుత్వంపై నిరసన జ్వాలలు పెల్లుబికిపోతున్నాయి.ఈనెల 15వ తేదీ నుంచి రగులుతున్న హింసాకాండలో 400మందికిపైగా పౌరులు మృతిచెందారు.ఈ యుద్ధకాండతో భయపడుతున్న ప్రజలు భద్రతకోసం సమీపదేశాలకు తరలిపోతున్నారు. కొందరైతే సురక్షిత స్థావరాలకు పరుగులు తీస్తున్నారు. ఉత్తరాన ఈజిప్టు, ఈశాన్యంవైపు ఎర్రసముద్రం, తూర్పువైపున ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న సూడాన్ దేశంలో దక్షిణాన దక్షిణ సూడాన్‌కూడా ఉంది. సైనిక నాయకత్వంలో ఉన్న ఈ ఈశాన్య ఆఫ్రికా దేశంలో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతోంది.సూడాన్ రాజధాని ఖర్టూమ్‌తో సహా దేశవ్యాప్తంగా ఇపుడు ఈహింసాకాండ చెలరేగిపోయింది. చకీలక ప్రాంతాల్లో పారామిలిటరీఫోర్స్ అయిన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ సభ్యులు, సూడాన్ సైన్యం మధ్య ఈఘర్షణలు తారాస్థాయికి చేరాయి. 2021వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటునుంచి కౌన్సిల్ ఆఫ్ జనరల్స్ పాలనలో ఉన్న సూడాన్‌లో ఇద్దరు మిలిటరీనేతల కేంద్రంగా వివాదం ప్రారంభం అయింది.వీరు సూడాన్‌ప్రస్తుత అధ్యక్షుడు ఆర్మీచీఫ్ జనరల్ అబ్దెల్ ఫత్తా అల్ బుర్హాన్ అయితే ఉప అధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఎఫ్ చీఫ్‌ఘనరల్ మహ్మద్ హమ్దాన్‌దగాలో. వీరిద్దరిమధ్యనే ఇపుడు ఈ ఆధిపత్యపోరు నడుస్తోంది. దగాలోను ఆయన సన్నిహితులు హెమెడ్తీగా కూడా పిలుచుకుంటారు. సూడాన్‌లో ప్రజాప్రభుత్వ ఏర్పాటుప్రతిపాదనలపై ఇద్దరునేతలు విభేదించడమే ఇపుడు ఈ హింసాకాండకు నిదర్శనం. లక్షమందితో బలంగా ఉన్న ఆర్‌ఎస్‌ఎఫ్‌ను సైన్యంలో విలీనం చేయాలనే ప్రతిపాదన తర్వాత సైన్యాధ్యక్షుడిగా ఎవరు ఉండాలనేది కూడా ఇపుడు ఈ హింసాకాండకు మూలమైంది. దేశవ్యాప్తంగా ర్యాపిడ్ సపోర్ట్‌ఫోర్స్‌ను మొహరించడం ఎప్పటికైనా సైన్యానికి ముప్పేనని భావించిన అధ్యక్షుడు ఈ విభాగాన్ని ముందు సైన్యంలో విలీనంచేసే ప్రక్రియకు మద్దతుపలికారు అనుకున్నదే తడవుగా తన విశేష అధికారాలతో ఆర్‌ఎస్‌ఎఫ్

**గన్ని మోహన్**

విలీనానికి కసరత్తులు మొదలవడంతోనే ఒక్కసారిగా హింసాకాండ చెలరేగింది. శక్తివంతంగా మారుతున్న ఆర్‌ఎస్‌ఎఫ్ మరింత శక్తివంతం కావడం ప్రస్తుత అధ్యక్షుడికి ఎంతమాత్రం ఇష్టంలేదు. 2013లో ఆవిర్భవించిన ఈవిభాగం డార్ఫర్‌లో తిరుగుబాటుదారులతో క్రూరంగాపోరాడి అప్రతిష్టపాలైన జాంజవీద్ మిలీషియా మూలాలు ఆర్‌ఎస్‌ఎఫ్‌లో ఉన్నాయని ఇప్పటికీ ప్రస్తుత సైనిక అధికారులు విశ్వసిస్తారు. ఆర్‌ఎస్‌ఎఫ్‌ను శక్తిగా మార్చడంలో జనరల్ దగాలో విశేషకృషిచేసారు. యెమెన్, లిబియా వివాదాల్లోను జోక్యంచేసుకోవడం, సూడాన్‌లోని కొన్ని బంగారుగనులపై ఆధిపత్యం సాధించడంతో ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే సంస్థపై మానవ హక్కుల ఉల్లంఘనకు కూడా పాల్పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. 2019లో 120మంది ఆందోళనకారులను సామూహికంగా హత్యచేసిందన్న అభియోగాలు ఈ ఆరెస్సెఫ్ ఎదుర్కొంటోంది. ఈ విభాగం సైన్యంలో విలీనమైతే తప్ప దేశరక్షణ, జాతీయభద్రతకు ముప్పు తప్పదని అక్కడి ప్రభుత్వపాలకులు పేర్కొంటున్నారు. సూడాన్‌కు సుదీర్ఘకాలంపాటు అధ్యక్షుడిగాపనిచేసిన ఒమర్ అల్ బషీర్ పదవినుంచి వైదొలిగిన తర్వాత ఈ ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి.బషీర్‌ను పదవి నుంచి దించేసేందుకు ఆనాడు సూడాన్‌లో సైన్యం తిరుగుబాటుచేసింది.ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూడాన్‌ప్రజలు డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. అత్యంత పాశవికంగా ఉద్యమకారులను అణిచివేస్తున్నారు. ఓవైపు సైన్యం,మరోవైపు ఈ ఆరెస్సెఫ్ రెండూ కూడా తమవంతు కృషిచేసాయి. ఇపుడు ఆధిపత్యం కోసం ఈ రెండు విభాగాలమధ్య ఏర్పడిన అగాథంతో వచ్చిన హింసాకాండ ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.తిరుగుబాటుతో 2021 అక్టోబరులో వచ్చిన ప్రభుత్వం తిరుగుబాటుతో కుప్పకూలింది. ఆ తర్వాతనుంచి జనరల్‌బుర్హాన్,జనరల్ దగాలోల మధ్య ఆధిపత్యపోరు తీవ్రతరమైంది. ఇద్దరిమధ్య సయోధ్య కుదర్చాలన్న ప్రయత్నాలకుకూడా గండిపడింది.సయోధ్యకు యత్నించిన దౌత్యవేత్తలే అయోమయంలో పడిపోయారు.పైగా ఇపుడుతాజాఘర్షణల్లో 400 మంది చనిపోగా మరో 3500మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు.సూడాన్‌లో జరుగుతున్న యుద్ధంగల్ఫ్ దేశాలతోపాటు ఇతర ఆఫ్రికాదేశాలకుసైతం ముప్పుగా అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులుపేర్కొంటున్నారు. ఇపుడు ఆర్‌ఎస్‌ఎఫ్ కీలకమా? లేక సూడాన్ మిలిటరీ ముఖ్యమా అన్నఅంశాన్ని పక్కనపెడితే 4.57 కోట్ల జనాభా ఉన్న ఈదేశం ఇపుడు రాజకీయ అస్థిరతకే కాకుండా ఆర్థికసుస్థిరతను కూడా కోల్పోతోంది. మధ్య ఆఫ్రికా రిబిప్లక్,ఛాద్, ఈజిప్టు, ఎరిత్రియా,ఇథియోపియా, లిబియా దేశాల సరిహద్దు తోఉన్న ఈదేశం ఇపుడుపూర్తిగా అస్థిరతకు లోనుకావడం పొరుగుదేశాలపై ఎక్కువప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.వీటికితోడు హెమిడ్తిపై అనేకఅవినీతి ఆరోపణలుకూడా ఉన్నాయి. సూడాన్‌లో ఉన్న బంగారపు గనులనుంచి భారీమొత్తంలో అక్రమపద్ధతుల్లో బంగారం ఎగుమతులుచేసుకుని భారీసంపదను కూడబెట్టారన్న ఆరోపణలున్నాయి.అధికారిక డిప్యూటీగా సుదీర్ఘకాలంకొనసాగుతున్న ఈతడుసూడాన్ పాలనామండలి అధ్యక్షుడిగా రావాలన్న ధృఢసంకల్పంకూడా తోడవడంతో ప్రస్తుత అధ్యక్ష, డిప్యూటీల మధ్యపోరునడుస్తోంది.ఈపోరులో దేశప్రజలు సమిధల వుతుండటం ఆందోళనకలిగించే అంశం.ఈపోరుపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయసంస్థలు తక్షణ జోక్యంచేసుకోవాలి.పరిస్థితిని పునఃసమీక్షచేసిఇరువర్గాల మధ్యసయోధ్య కుదర్చని పక్షంలో రాజకీయంగాను మరింత సంక్షోభం ఎదుర్కొనడంతోపాటు దేశంలోవిధ్వంసకాండ మరింత పెరిగిపోతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



సూడాన్

# వర్గ ఉద్యమాలే కులవివక్షకు అడ్డుకట్ట!

కుల సమస్యపై అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ వైఖరిపై అనేక అవాస్తవమైన విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో కులవ్యవస్థ పునాది కమిటీ, కులవ్యవస్థకు అడ్డుకట్ట ఎలా జరుగుతుంది అన్నది అవగాహన చేసుకుందాం. కులవివక్షత, అంటరానితనం,కుల అణచివేత ఇప్పుడే కనుగొన్నట్లు కొందరు భావిస్తున్నారు. కులసమస్య పరిష్కారం కాకుండా దేశంలో సమస్యలు పరిష్కారం కావని, ముందుగా కుల వ్యతిరేకత పోరాటాలు చేయాలని, ఆ తర్వాత మాత్రమే వర్గపోరాటాలు చేయాలని కొందరు మార్క్సిజానికి, అంబేద్కరిజాన్ని జోడిస్తేనే నేటి వ్యవస్థ మార్పు సాధ్యమవుతుందని మరికొందరు, దానికి అనుగుణంగానే లాల్, నీల్ జెండాలు ఐక్యం కావాలని చెబుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు ఆర్థిక అసమానతలు ఎలా దోహదం చేశాయి అన్న విషయాలను గుర్తించడంలో కొన్ని కమ్యూనిస్టు శ్రేణులు, కులపోరాటవాదులు విఫలమవుతున్నారు. అసలు కులాల ఏర్పాటుకు దారితీసిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు ఏమిటన్నది పరిశీలన చేయడం చాలాఅవసరం. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత సమాజంలో కులం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. ఆదిమ సమాజం చివరి దశ ముందువర్గాలు, వర్ణాలు, కులాలు లేని పరిస్థితుల్లో వర్ణవిభజన, కుల విభజనకు దారితీసిన పరిస్థితులు ఏమిటి?ఆ కాలంలో ఆర్యులు సింధు నది పరివాహక ప్రాంతమైన పంజాబ్‌లో ప్రవేశించి తూర్పు గంగానది మైదాన ప్రాంతపు వైపు వచ్చారు. మొదట వీరు దేశదిమ్మర్లుగా ఉన్నారు.అప్పటికే ఆ ప్రాంతంలో ద్రవిడ తెగలున్నాయి. భూ ప్రాంతాల ఆధిపత్యం కొరకు ఆర్యులు,ద్రావిడుల మధ్య యుద్ధాలు జరిగాయి.యుద్ధాలలో గెలిచిన తెగ ఓడిపోయిన తెగప్రజలను మొదట చంపివేశారు.ఆ తర్వాత యుద్ధంలో ఓడిపోయిన ద్రావిడులను బానిసలుగా చేసుకున్న ఆర్యులు వారిని ఊరికి దూరంగా ఉంచారు. వారిని అంటరానివారిగా చూశారు. నిప్పు కనిపెట్టడం, వ్యవసాయం నేర్చుకోవడంతో తమ బానిసలుగా ఉన్నవారి చేత వ్యవసాయం చేయించి ఆర్యులు అదనపు ఉత్పత్తిని పొందారు. ఆవిధంగా శ్రమదోపిడీ ప్రారంభమై బానిస యజమానిగా, బానిస సమాజానికి పునాది ఏర్పడింది.వ్యవసాయం స్థిరమైన వృత్తిగా ఏర్పడటం, ఉత్పత్తిపెరగడంతో తెగలమధ్య యుద్ధాలు తీవ్రమైనాయి.సమాజం యుద్ధం చేసేవాళ్లుగా విభజింపబడింది. గణపతి యుద్ధ నాయకుడు అయ్యాడు.గణవ్యవస్థ విచ్ఛిన్న దశలో తనకు తాను రాజుగా గణపతి ప్రకటించుకున్నాడు. క్రమంగా బానిస సమాజం ఏర్పడింది. బానిస సమాజ ఏర్పాటుకు భూమి కోసం యుద్ధాలు కారణం అయ్యాయి. బానిస సమాజంలో వర్ణవిభజన జరిగింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా సమాజం విభజించబడింది. హిమాలయ పర్వతప్రాంతంలో అనేక తెగలకు చెందిన పర్వత ప్రాంతవాసులను నిషాదులుగా పిలిచేవారు. వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవీరిని, వీరి ప్రాంతాలను కూడా ఆర్యులు ఆక్రమించుకుని తమ సేవకులుగా చేసుకుని పంచములుగాస్థానం కల్పించారు. సమాజంలో తమస్థానాలను సుస్థిరం చేసుకోవడానికి పురోహితవర్గం, యుద్ధవీరుల వర్గం ఐక్యం అయ్యారు. రాజుని దేవుడుగా పురోహితవర్గం అభివర్ణిస్తే, పురోహితున్ని పవిత్రుడిగా రాజు పేర్కొన్నారు. వర్ణ విభజనకు ఆర్థిక అంశాలే పునాదిగా ఉన్నాయి. రాజు భూమికి అధిపతిగా ఉన్నారు. బ్రాహ్మణుడు సమాజం చేత గౌరవం పొంది అన్నిటినీ పొందాడు. వైశ్యుడు వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించాడు. సమాజానికి అవసరం అయిన ఉత్పత్తులు సృష్టించే శూద్రులకు మాత్రం వాటిపై హక్కు ఉండదు.ఆర్థికంగా సంపన్నులై,అపార పశుసంపద కలిగిన వారికి మాత్రం వైశ్యులలో స్థానం కల్పించారు. దీన్ని గమనిస్తే ఆర్థిక అవసరాల ప్రాముఖ్యంగా ఏర్పడినదే వర్ణవ్యవస్థ. వర్ణవిభజన వ్యవస్థను పరిరక్షించడానికి కట్టుదిట్టమైన అణచివేత, మతపరమైన విధానాలు ప్రవేశపెట్టారు. వర్ణవిభజనను వ్యతిరేకిస్తే కఠినమైన శిక్షలు తప్పవని, మరో జన్మలో కూడా నీచంగా జన్మిస్తారని

**బొల్లిముంత సాంబశివరావు**

నరకం తప్పదని శూద్రవర్గాన్ని భయపెట్టారు. బానిస సమాజంలో ఏర్పడిన వర్ణవిభజన దాని నుంచి వృత్తిపరమైన విభజన జరగగా, ఆ వ్యవస్థ చివరి దశలో శూద్ర వర్ణానికి చెందిన కొన్ని శాఖలు ఫ్యూడల్ సమాజంలో భూమి కాపలాదారులుగా, అజమాయిషీదారులుగా మారారు. ఈ వృత్తిదారుల నుంచే కాపు, కమ్మ, రెడ్డి, రాజు,ఎస్సీ కులాలుగా ఏర్పడ్డాయి.కుల విభజనను ఫ్యూడల్



వర్గం ఆమోదించింది.కమ్మ,రెడ్డి, కాపు, క్షత్రియ కులాలుక్రమంగా భూమిని, ఉత్పత్తి పరికరాలను తమ ఆధీనంలోకి తెచ్చుకుని ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెంది శూద్రవర్గంలో అగ్రకులాలుగా మారారు. నేడు అగ్రవర్ణాల కన్నా ఈ కులాలకు చెందిన వారు ఆర్థికంగా,రాజకీయంగా పట్టుసాధించి రాష్ట్రంలో పాలక వర్గాలుగా మారారు. ఈ అగ్రకులాల్లో కూడా కమ్మ,రెడ్డి, కులాల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. ఇందుకు ఆర్థిక సంబంధాలేకారణం. ఈ పరిణామక్రమాన్ని గమనిస్తే వర్ణవిభజన నుంచి ఫ్యూడల్ సమాజంలో కులవ్యవస్థ ఏర్పాటు జరిగిందనే వాస్తవం వెల్లడవుతున్నది. అగ్రవర్ణాలు, శూద్రవర్ణ ప్రజలను ఊరికి దూరంగా పెట్టినట్టే ఎస్సీ కులాలను అగ్రకులాల వారు ఊరికి దూరంగా ఉంచారు. కొంతభూమి, పశువులు, వృత్తిపరికరాలు కలిగిన యాదవ, గౌడ,చాకలి, మంగలి కులాలను గ్రామంలోనే ఉండనిచ్చారు. కుల దొంతరను ఫ్యూడల్ వర్గం ప్రోత్సహిస్తూ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఉన్నది. కులవ్యవస్థకు, కుల అణచివేతకు చారిత్రక కారణాలను విస్మరించి భూస్వామ్య వర్గ, పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలమైన విధంగా కుల సమస్యపై ప్రచారం చేస్తూ భారత కమ్యూనిస్టు ఉద్యమంపై కొందరు విషపూరిత ప్రచారం చేస్తున్నారు. కుల వ్యతిరేక పోరాట అవగాహనలో అంబేద్కర్ ఆలోచనకు, ఉమ్మడికమ్యూనిస్టు పార్టీ ఆలోచన, మధ్య కుదరని అంశాలు చాలాఉన్నాయి. అంబేద్కర్‌ల కుల వ్యత్యాసాలకు, కులవివక్షకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. దాన్ని అందరూ అంగీకరిస్తారు.ఈ విషయంలో విభేదాలు లేవు. కుల వివక్ష,కుల అణచివేత ఎలా తొలుగుతుంది అన్ని విషయంలో కమ్యూనిస్టులకు అంబేద్కర్‌కు మధ్య విభేదం ఉంది. కులవ్యవస్థ ఫ్యూడల్ సమాజం సృష్టిని, కుల అణచివేతకు అదే కారణమని, ఫ్యూడల్ వ్యవస్థను కూలద్రోయడం ద్వారానే కుల వివక్షపోతుందని అంబేద్కర్ గుర్తించలేదు అందుకే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదు. కుల వివక్ష వ్యతిరేక పోరాటాలకే ఆయన పరిమితమైనారు. కమ్యూనిస్టు పార్టీ అర్ధఫ్యూడల్ వ్యవస్థే. కులాల ఏర్పాటుకు కారణమని, ఆ వ్యవస్థను కూలద్రోయటం ద్వారానే కుల అణచివేతను, వివక్షను ఆపగలమని చెప్పి,అందుకు భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాలు చేపట్టింది. తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో కులాలను విస్మరించి గ్రామీణపేదలు అందరూ ఐక్యమై నైజాం నవాబుకి, జమీందార్లకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసుకుని ఫ్యూడల్ వర్గాలు పట్నాలకు పరుగులు పెట్టేలా చేసి, అన్నివర్గాల పేదలు తలఎత్తుకు తిరిగేలా చేసిన వర్గ పోరాటాల ద్వారానే కులసమస్యకు పరిష్కారంఉందనే వాస్తవం వెల్లడించింది. ఇలాంటిపోరాటాలు జరిగిన ప్రాంతాలో పేదల మధ్య కులఅంతరాలు తగ్గాయి. కొన్ని ప్రాంతాల్లో దళితుల్లో ఏర్పడిన రాజకీయ చైతన్యం వర్గ ఉద్యమాల ద్వారా వచ్చిందే. భారత సామాజిక వ్యవస్థ అర్ధవలస, అర్ధఫ్యూడల్ వ్యవస్థ గ్రామీణప్రాంతంలో నేటికీ ఫ్యూడల్ సంబంధాలు బలంగా ఉన్నాయి.వివక్షకు ఎక్కువగా గురవుతున్నది ఇక్కడే. పాలకవర్గాలు కుల వైరుధ్యాలను పెంచుతూ నేటి వ్యవస్థను కాపాడుతూ వస్తున్నారు. అందువలన అర్ధఫ్యూడల్ వ్యవస్థను కూలదోసి దున్నేవానికే భూమి సాధించుకున్నప్పుడే కుల వివక్షత ఆగుతుంది. అంబేద్కర్‌వాదులుగా ప్రచారం చేసుకునే కొందరు కుల పోరాటాన్ని ముందుకు తెస్తున్నారు. దీని అర్థం అగ్రకులాల, దళిత కులాల మధ్య జరిగే పోరాటంలో ఎవరో ఒకరు విజయం సాధించాలి. ఇది పరస్పర మారణకాండకు దారితీస్తుంది. ఇది కుల సమస్యకు పరిష్కారమే కాదు.అంబేద్కర్ ఇలాంటి కుల పోరాటం చేయాలని చెప్పలేదు.లాల్, నీల్ జెండాలు ఐక్యంకావాలనే నినాదం కొందరు ముందుకు తెచ్చారు. ఇందులో సిపిఐ, సిపియం పార్టీలు గొంతు కలపటమే ఆశ్చర్యంగా ఉంది.కుల సమస్యతోపాటు దేశ సమస్యలు పరిష్కారం కావాలంటే మార్క్సిజానికి,అంబేద్కరిజాన్ని జత చేయాలని,అందుకు లాల్,నీల్ శక్తులు ఐక్యం కావాలంటున్నారు. మార్క్సిజం, అంబేద్కరిజం పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు. భావపరంగా వీటి మధ్య ఐక్యత సాధ్యంకాదు. వ్యవస్థ వ్యతిరేక పోరాటంలో కలిసివచ్చే శక్తులతో కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటన నిర్మిస్తుంది.ఇందులో నీల్‌శక్తులు కూడా భాగస్వామ్యం కావచ్చు. ఐక్యతకు,ఐక్యకార్యాచరణకు మధ్య తేడాఇది. దీనికి సిపిఐ, సిపిఐ(యం) పార్టీ ఏమి చెబుతాయి. లాల్, నీల్ ఐక్యత అంటే మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే.దేశ సమస్యలకు, కుల సమస్యకు పరిష్కారం కాదనిచెప్పటమే కదా! అంటే మార్క్సిజం సిద్ధాంతంపై సిపిఐ, సిపియం పార్టీలకు పూర్తివిశ్వాసం లేకపోవటమే కదా. సరైనదిశలో వర్గపోరాటాలు జరిగినప్పుడు కులసమస్యపై మార్క్సిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు రాలేదు.వర్గపోరాటాల నుండి కమ్యూనిస్టు పార్టీ దూరంకావడం వలనే కుల సమస్యపై కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణులు ముందుకు వస్తున్నాయి.ఈ ధోరణులకు అడ్డుకట్ట వేయాలంటే వర్గఉద్యమ నిర్మాణం జరగాలి. ●

# విగ్రహం ధ్వంసం





యు.కొత్తపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) : మండల కేంద్రం కొత్తపల్లి ఊర చెరువు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కాపు నాయకుడు దివంగత వంగవీటి మోహన రంగ విగ్రహాన్ని శనివారం గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. విగ్రహం చేతిని విరగగొట్టారు. దీంతో స్థానిక కాపు యువకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రామలింగేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వేళాపాళాలేదు..విశ్రాంతిలేదు..
## శెలవుల్లేవు..సేదతీరే
# సమయంలేదు

### అంబాజీపేటలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఆవేదన



అంబాజీపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం నిర్ధేశించిన గడపగడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే పడుతున్న ఆరాటం గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల పాలిట శాపంగా మారింది. గత ఏడాది మే నెలలో అంబాజీపేట మండలంలో ప్రారంబించిన గడపగడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలలో కార్యక్రమాన్ని పూర్తి చేయగా మండలంలో ఉన్న నాలుగు మేజర్ పంచాయితీలలో ఎక్కువ విస్తీర్ణం, జనాభా కలిగిన మాచవరం గ్రామ పంచాయతీలో 7వ రోజు కార్యక్రమం శనివారం జరిగింది. వేసవికాలం దృష్ట్యా గత పది రోజులుగా మండుతున్న అగ్నిగోళంలా భగభగలాడుతున్న మండుటెండలో ఇంటింటికీ తిరిగేందుకు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుతో పాటు, పార్టీ శ్రేణులు, గ్రామ రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ముచ్చెమటలు కక్కుతున్నారు.

- తరువాయి 6లో..



# నిర్లక్ష్యం

**• చెత్త తగులుబెట్టారు • గ్రామంలోకి పొగ వ్యాపించింది**

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో చెత్త తగులబెట్టారు... తద్వారా ఆ పొగ కాస్త గ్రామంలోకి వ్యాపించింది. తమకే ఏమీ తెలియదు అన్నట్లుగా అటు పంచాయతీ పాలకవర్గం,ఇటు పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంతో చోద్యం చూస్తున్నారు. అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్తాచెదారంతో ఆ గ్రామంలో గల చెరువును కప్పేస్తున్నారు. అయితే ఆ చెత్త మరింతగా కుళ్ళిపోవడం పోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దాంతో ఆ చెత్తను తగులబెట్టేశారు. ఆ చెత్త అంటుకోవడంతో విపరీతమైన పొగ వ్యాపించింది. అంతేకాకుండా ఆ పొగ దుర్వాసన వెదజల్లుతూ గ్రామంలోకి సైతం వ్యాపించడంతో స్థానికులు మరింత భయాందోళనకు

తరువాయి 6లో..

## ఘనంగా
# ధరిత్రి దినోత్సవం

**• ఎం.భాస్కర్ చంద్రారెడ్డి**

గండేపల్లి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త): ధరిత్రి దినోత్సవం (ఎర్త్డే) సందర్భంగా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ ఇంచార్జ్ మేడపాటి భాస్కర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని పుట్టిన రోజు,పెళ్లి రోజు తదితర పర్వదినాలలో మొక్కలు నాటడం మొక్కలు పంపిణీ చేయడం

తరువాయి 6లో..





### ఘన, వ్యర్ధ పదార్థాల
## నిర్వహణా కేంద్రాన్ని
### పరిశీలించిన కమిషనర్

కాకినాడ సిటీ,ఏప్రిల్ 22,(ప్రభాతవార్త) : నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల శనివారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదిత్య కళాశాల- డి మార్ట్ ప్రాంతాల మీదుగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. రోడ్ల శుభ్రత ఎలా ఉంది,డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారా,పారిశుధ్య కార్మికులు సకాలంలో విధులకు వెళుతున్నారా,లేదా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.

- మిగతా 6లో..

## సర్పవరం గ్రామంలో జిల్లాస్థాయి
# ఆర్చరీ పోటీలు

**విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పుల్లా చందు**



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** రూరల్ మండలం సర్పవరం గ్రామంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వం రావు, వైసిపి నాయకులు పుల్లా చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లా చందర్రావు చారిటబుల్

- మిగతా 6లో..

# పాఠంశెట్టి సేవలు అభినందనీయం

**• ఎంపీ మార్గాని భరత్ రామ్**

**కడియం, ఏప్రిల్22 ప్రభాతవార్త :** దాతలు సేవలు ఎల్లడా అభినందనీయమని రాజమండ్రి ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. బుర్రిలంకలోని ప్రముఖ నర్సరీ రైతు, పి ఎస్ ఎం కన్వెన్షన్ అధినేత పాటం శెట్టి శ్రీనివాస్ చక్రవర్తి తన తల్లి పేరిట ఏర్పాటుచేసిన ఉచిత పరిశుభ్ర తాగునీటి వాటర్ ప్లాంట్ ను శనివారం ఎంపీ మార్గాని భరత్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటైన సభలో వక్తలు పాఠంశెట్టి లక్ష్మి పేరిట ఏర్పాటు చేసిన ఈ మంచినీటి సదుపాయం గ్రామంలో ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఇలాంటి సేవలను స్ఫూర్తిగా తీసుకొని మరి



కొంతమంది ముందుకొస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీ భరత్ అన్నారు. గ్రామాల్లో ఉచితంగా పరిశుభ్రమైన నీటిని అందించడం చాలా మంచి కార్యక్రమని చందన, ఆకుల ప్రశంసించారు. ఎన్నో సేవా కార్యక్రమాలకి చేయూతనందిస్తున్న చక్రవర్తి తండ్రి

తరువాయి 6లో..

## నియోజకవర్గ ముస్లింలకు తోఫాను
# అందించిన బత్తులదంపతులు



**కోరుకొండ ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)** రాజానగరం నియోజకవర్గంలో ఉన్నటువంటి 26 గ్రామాల్లో ఉన్న1200ల ముస్లింకుటుంబాలకు పవిత్ర రంజాన్ ని పురస్కరించుకొని నియోజకవర్గజనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులఆధ్వర్యంలోరంజాన్ తోఫానుఅందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లా చూపిన సత్యమార్గం అందరికీఅనుసరణీ యమని,ముస్లిం సోదరుల సహకారంతో భక్తిశ్రద్ధలతో చేపట్టిన రంజాన్ తోఫా కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కోరారు. సత్యనిష్ట, ధర్మాచరణ, దానధర్మాలు, ఉపవాస

- మిగతా 6లో..



## పేద ముస్లీం సోదరులకు సాయం

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** పవిత్ర రంజాన్ వేడుకలను పురస్కరించుకుని శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో శనివారం అమలాపురం రూరల్ మండలం బండారులంక మసీదులో పేద ముస్లీం సోదరులకు సాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు చేతుల మీదుగా ముస్లీం సోదరులకు నిత్యవసర సరుకులు, బట్టలు అందజేశారు. తొలుత ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి అబ్జర్వర్ పెచ్చెట్టి బాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, ఇమామ్, అర్జత్, లాల్ బిబి, ఫిరోజ్ ,మస్తాన్, కాశిన బాబి, బండి సుబ్బారావు, గోసంగి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### వేడుకల్లో పాల్గొన్న ఒంటిపల్లి



**ఆలమూరు ఏప్రిల్ 22, (ప్రభాత వార్త ):** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని, ఈ రంజాన్ పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త ఒంటిపల్లి పాపారావు అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు కండ్రిగపేటలోని ఆల్ హుదా మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఒంటిపల్లి పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పాపారావుకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదరభావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అల్లాహ్ దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. శిథిలావస్థకు చేరుకున్న మసీదును సుందరంగా తీర్చిదిద్దిన ఒంటిపల్లికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగ

**మామిడికుదురు.ఏప్రిల్22 ప్రభాతవార్త :** మామిడికుదురు మండల పరిధిలోని ముస్లిం సోదరులు శనివారం ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా మామిడికుదురు,నగరం, మొగలికుదురు,కొమరాడ,మగటపల్లి గ్రామాల లోని మసీదుల్లో ప్రార్థనలు జరిగాయి. అనేక మంది పేదలకు దాన, ధర్మాలు చేశారు.స్థానిక షియ్యా మసీదుల మత ప్రభోదకులు షబ్బర్ అలీ జైదీ, సున్నీ జామియా మసీదులో సాదిక్ అన్వర్ రజ్వి, పన్జేషా వద్ద సయ్యద్ కల్బె హుస్సేన్ జైదీ, మొగలికుదురు లో మొహమ్మద్ ఇబ్రహీం జైనబీ లు ప్రత్యేక నమాజులు(ప్రార్థనలు)చేయించారు ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలకు హాజరయ్యారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చాయ్‌వి గార్డ్ వినికిడి యంత్రాలు పంపిణీ

**రావులపాలెం, ఏప్రిల్ 22 (ప్రభాత వార్త) :** చాయ్ వి గార్డ్ ఆర్థిక సహాయం తో పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని జడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఫెసిలిటేటర్ బి మహిమారావు చాయ్ వి గార్డ్ ఆర్థిక సహాయం తో 72మందికి 8 లక్షలు విలువ చేసేవినికిడి యంత్రాలను ఫాదర్స్ , జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాసరావు చేతులు మీదుగా యంత్రాలను పంపిణీచేసారు. ఈ సందర్భంగా పారా డైరెక్టర్ ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వినికిడి పరికరాలను ఉపయోగించుకుని పిల్లల భవిష్యత్తుకి తోడ్పడాలని తల్లిదండ్రులకు పిల్లల పట్ల చాలా ఓపిక తో చూసుకోవాలని అన్నారు. పారా అడ్మినిస్ట్రేటర్ సెబాస్టియన్ ఎన్నో సంవత్సరాల నుంచి సుబ్బాయమ్మ చాలా కష్టపడి ఇటువంటి కార్యక్రమాలు ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. రాజమండ్రి దేవి కేర్ డాక్టర్ సూర్య పిల్లల తల్లిదండ్రులకు వినికిడి యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి అనే దానిపై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. క్యాంపుకు విచ్చేసిన 150 మంది పిల్లలు తల్లిదండ్రులకు ఈకార్యక్రమంలో సుందర్, హరీష్ ఆడియాలజిస్ట్,ఊబలంక పిహెచ్ సి బి. శ్రీకాంత్ , రావులపాలెం ,కొత్తపేట డిగ్రీ కళాశాల విద్యార్థులు,పారా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేళాపాళాలేదు..విశ్రాంతిలేదు.. శెలవుల్లేవు..సేదతీరే సమయంలేదు

ఇంటింటికీ తిరిగే సమయంలో ఎక్కువ మంది కనిపించాలనే ఆరాటంలో గ్రామ సచివాలయానికి సంబందంలేని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లనను కూడా రప్పిస్తున్నారు. పరుగుల పోటీలో ముందున్నవారే విజయం సాధిస్తారనే రీతిలో ఉరుకులు, పరుగులతో ఇంటింటికీ వెళు తూ గృహ యజమానులకు చేతిలో పాంప్లేట్ పెట్టి వచ్చేస్తున్నారు. వైసీపీ నాయకులు ఏం చెబుతున్నారో వినేవాళ్ళకు తెలియదు.. గృహస్తులు ఏం అడిగినా చెప్పేందుకు వీరి వద్ద సమాధానం లేదు. గుచ్చిగుచ్చి అడిగితే పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డుతగలడానికి సిద్ధంగా ఉంటారు. బాధితుల వినతులు, సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లకుండా చేయడమే వీరి పని. ఇంటింటికీ వెళ్ళాం... పాంప్లేట్ ఇచ్చాం.. అనే చందంగా గడపగడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేయడంలో ముందువరుసలో ఉన్నారని చెప్పడం అతిసయోక్తికాదు. ఇదిలా ఉండగా గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల, అంగన్వాడీ, వైద్య సిబ్బందిలో ఎక్కువ మంది బాలికలు, యువతులు, మహిళలు ఉండడంతో ఉదయం ఏడు గంటలకే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ఆదరాబాదరగా పనులు ముగించుకుని కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం వరకు మండుటెండలో తిరగడంలో నీరసించి ఎక్కడపడితే అక్కడ కూలడిపోతున్నారు. కార్యక్రమం నిర్వహించే గ్రామ సచివాలయ పరిధిలోని సిబ్బందితో పాటు, ఆ ప్రాంతానికి సంబందంలేని సిబ్బందిని కూడా రావాలనడం ఏమిటని కొందరు పైకి చెప్పుకోలేక లోలోనే మధనపడుతున్నారు. పండుగ శెలవులు రోజుల్లోనూ తమన వదలడంలేదని, అలాగే ఆదివారం కూడా గడపగడపకు కార్యక్రమాన్ని చేపట్టడంతో తాము మానసికంగాను, శారీరకంగానూ చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భగభగలాడే ఎండకు తట్టుకోలేక నీరసించి కాసేపు విశ్రాంతి తీసుకుందామనుకుంటే పార్టీ నాయకులకు కేకలు వేసి, అవమానకరంగా మాట్లాడుతున్నారని తమ బాధను "ప్రభాతవార్త" వద్ద వెళ్ళగక్కుకున్నారు. గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేయాలనే ఉద్దేశంతో పండుగ సెలవులు, ఆదివారం రోజుల్లో కూడా తమను వైసీపీ నాయకులు తమ కూడా తిప్పుకుంటున్నారని, బాలికలు, యువతలు, మహిళలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే చిట్టిబాబు గుర్తించి, ఆరోజు కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతంలోని సిబ్బందిని మాత్రమే ఉపయోగించుకోవాలని కోరుతున్నారు.

## చంద్రబాబునాయుడుపై దాడి చేయించింది జగనే

### ఓటమి భయంతోనే దాడులు : టీడీపీ నేత జియం హరీష్



**అమలాపురం,ఏప్రిల్22 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడిని సిఎం జగన్ మోహన్ రెడ్డి తన అనుచరులతో చేయించారని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు.చంద్రబాబునాయుడికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఇటువంటి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత వున్న వ్యక్తిపై దాడులు జరుగుతుంటే నిఘా,పోలీసు వ్యవస్థలు ఏంచేస్తున్నాయని, రాష్ట్రలో శాంతి భద్రతలు ఎక్కడున్నాయని హరీష్ ప్రశ్నించారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు వస్తున్నారని తెలిసి అల్లర్లు సృష్టించడానికి మంత్రి ఆదిమూలం సురేష్ సిద్ధంగా వున్నా పోలీసులు మాత్రం చూసిచూడనట్టు వ్యవహరించారని, అదే ప్రతిపక్ష పార్టీలు శాంతియుతంగా నిరసన తెలిపితే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు.దళితులపై దాడి చేసినప్పుడు ఆదిమూలం సురేష్ నిద్రపోయారా అని,దళిత డ్రైవర్ ని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలో దళితులు గుర్తురాలేదా అని అన్నారు.అక్రమాస్తుల కేసులో ఏ 1,ఏ 2 లుగా సురేష్ దంపతులు వున్నారని వారు కూడా చంద్రబాబునాయుడుపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా వుందని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి,ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుపై దాడికి పాల్పడటం,ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమ అరెస్టులతో వేధించడం వంటి కారణాలతో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేనందున గవర్నర్ కల్పించుకుని ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన అమలుచేయాలని హరీష్ బాలయోగి కోరారు.

## వానపల్లిలో వివాహిత హత్య..?

**- బావిలో పడేసి మూత వేసిన గుర్తు తెలియని వ్యక్తులు - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**



**కొత్తపేట, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :** కొత్తపేట మండలం వానపల్లి శివారు ఇందిరానగర్ కు చెందిన ఒక వివాహిత హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై వి. మణికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇందిరా నగర్ కు చెందిన పాము లక్ష్మి. , కాసులు దంపతులకు ఇద్దరు పిల్లలు. కాసులు వలుపు కార్మికుడు కాగా భార్య లక్ష్మి ఇంటి సమీపంలో పాన్ షాప్ నడుపుకుంటుంది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన కుమార్తె శైలును పదో తరగతి పరీక్ష రాయించేందుకు రాజోలు తీసుకువెళ్లి తీసుకు వచ్చింది. అనంతరం ఆమె కనిపించకుండా పోయింది. భర్త చుట్టుపక్కల గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు. అయితే ఈనెల 21వ తేదీన స్థానిక బండారు గంగరాజు కొబ్బరి తోటలోని బోరు బావి వద్ద దుర్వాసన వస్తుండడంతో అక్కడ కూలి పని చేసుకుంటున్న లంక చిన్న వెర్రియ్య బోరు బావిపై ఉన్న మూతను తొలగించి చూసాడు. ఆ బావిలో ఒక మహిళా మృతదేహం ఉన్నట్టు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి డీఎస్పీ కె.వి.రమణ, సీఐ ఎన్ రజనీ కుమార్, ఎస్సై మణికుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆ మృతదేహం పాము లక్ష్మిది గా కుటుంబ సభ్యులు గుర్తించారు. ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు బావిలో పడేసి పైన మూత వేయడంతో ఆమె మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మణికుమార్ తెలిపారు.

## ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థుల హవా




**గండేపల్లి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ లో ఎం.బి.ఎ. విద్యార్థులు కాకినాడ జె.ఎన్.టి.యు.కే నందు ఎక్లార్ పేరిట ఈనెల 20,21తేదీలలో నిర్వహించిన మేనేజ్మెంట్ ఫెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచారు.ఫైనాన్స్ విభాగంలో పి.సుధీర్,జె.అపర్ణ, ఎం. శరవణ తుషార, అలాగే హెచ్. ఆర్. (మానవవనరుల) విభాగంలో బి. సాయి నరేంద్రాయుడు,కే.ఎస్.ఎన్.కిరీటి, బి.వి.ఎస్. సాయి.,అలాగే "బిజినెస్ లా" విభాగంలో ఎ.శాంతి, బి. సాయి నరేంద్ర నాయుడు, జి.దేవి సృజన,ఎం. శరవణ తుషార, లు అత్యుత్తమ ప్రతిభ తో ప్రథమ బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్. డా.సంజయ్ కుమార్ తెలిపారు.విజేతలు నగదు బహుమతులు,జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు, గెలుపొందినట్లు తెలియజేశారు. విజేతలను డైరెక్టర్ డా. ఎన్.సుగుణారెడ్డి అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి అనుకున్న లక్ష్యాలు విజయవంతంగా చేరుకోవాలని ఆకాంక్షించారు.వైస్ ప్రిన్సిపాల్. ఎ.విజయ భార్గవి,మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలను అభినందించారు.

## పాఠంశెట్టి సేవలు అభినందనీయం- ఎంపీ మార్గాని భరత్ రామ్

మొదటి పేజీ తరువాయి

పాఠం శెట్టి చిన్న మహాలక్ష్మి నాయుడుని ఈ సందర్భంగా సభలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు గిరజాల బాబు, కానుబోయిన సాగర్, నర్సరీ ప్రముఖులు పల్ల సుబ్రహ్మణ్యం పుల్లా చంటియ్య, గట్టి నరసయ్య, మార్గాని సత్యనారాయణ, వారా రాము, పుల్లా రామారావు, కొత్తపల్లి శివాజీ, ఈలి గోపాలం, పుల్లా ఆంజనేయులు, పల్ల సత్తిబాబు, పంతం గణపతి, పాటంశెట్టి రాంజీ, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## సర్పవరం గ్రామంలో జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు

ట్రస్ట్ వ్యవస్థాపకులు చందు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో ఆశక్తి పెంచుకుంటే మానసిక వికాసానికి, ఏకాగ్రతకు దోహద పడుతోందని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనమే ప్రథమ విజేతగా భావించాలన్నారు. క్రీడల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఆర్చరీలో చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. జిల్లా స్థాయి పోటీలు సర్పవరం గ్రామంలో నిర్వహించడం గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడల్లో రాణించే చిన్నారులు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలను ప్రోత్సహించడం కోసం పుల్ల చంద్రరావు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు పుల్ల చందు రూ.10వేల రూపాయిలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లలకు శిక్షణ ఇచ్చి బావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న శిక్షకులు కె.శ్రీను(జాకీచాన్)ను అభినందించారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కె.పద్మనాభం మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన జ్యోతిసురేఖ ఆర్చరీలో ప్రపంచస్థాయిలో విజేతతో పాటు అర్జున అవార్డును సాధించడం దేశానికి గర్వకారణమన్నారు. గతంలో ఆర్చరీ క్రీడ అంటే ఏజన్సీ ప్రాంతానికి వెళ్ళాల్సి వచ్చేది. నేడు అన్ని ప్రాంత వాసులు ప్రోత్సాహం చూపడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆర్చరీ క్రీడలో 75మంది బాలబాలికలు పాల్గొనగా విజేతలకు అతిధులు మెడల్స్ అందజేసారు. బహుమతి ప్రధానోత్సవంలో పుల్ల చంద్రరరావు చారిటబుల్ ట్రస్టు తరపున వ్యవస్థాపకులు పుల్ల చందు పదివేల చెక్కును నిర్వాహకులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ డవలెప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాసకుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు జెఎన్ఎస్ గోపాలకృష్ణ, రబ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు కె.కృష్ణ, శ్రీభావనారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పుల్ల నారాయణరావు, సభ్యులు ఎల్.శ్యామాలాదేవి వీరభద్రరాజు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను మోసగించిన యువకుడు పై కేసు నమోదు

**యు. కొత్తపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) :** ఒక మైనర్ బాలికను మోసగించాడంటూ ఇచ్చిన పిర్యాదు మేరకు ఒక యువకుడిపై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేసినట్లు శనివారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పొన్నాడ శివారు కోనపాప పేటకు చెందిన మైనర్ బాలికను ఉప్పాడకు చెందిన గంటా యేసు ప్రేమ పేరుతో మోసగించడంతో పాటు శారీరకంగా అనుభవించాడని బాలిక తల్లి అమజాలపు మహాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి పిఠాపురం సీఐ వై ఆర్ కె శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## నిర్లక్ష్యం

గురవుతున్నారు ఈ పొగపీలిస్తే శ్వాస కోస సంబంధిత వ్యాధులు ప్రభలు తాయంటూ స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇంతిలా చెత్త తగులబడి ప్రాణహాని కలిగించే పొగ గ్రామంలోకి వ్యాపించిన సరే స్థానికంగా ఉన్న పాలకవర్గం గానీ అటు అధికారులు కానీ చర్యలకు ఉపక్రమించలేదు. దాంతో ఆ పొగ పీల్చలేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ అధికారులను వివరణ కోరగా తాము అంటించలేదని, ఆ పని ఆకతాయిలు చేసి ఉంటారని చెప్పుకొస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పొగ బారినపడి స్థానికులు ఇబ్బందులు పడే ప్రమాదం కనిపిస్తోంది.

## ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణా కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

మరిన్ని మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు అక్కడే ఉన్న నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృధ్వీ చరణ్ కు సూచనలు ఇచ్చారు. అక్కడి నుంచి వెహికల్ యార్డ్ ను సందర్శించారు. వాహనాలన్నీ సకాలంలో విధులకు వెళుతున్నాయో లేదో పరిశీలించారు. పర్యటనలో భాగంగా ఘన,వ్యర్థ పదార్థాల నిర్వహణా కేంద్రాన్ని కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఎన్విరాన్ ఎకో మేనేజ్మెంట్ సంస్థ ద్వారా పొడి చెత్త ను ప్రాసెసింగ్ ప్రక్రియ చేస్తున్నట్లు డిఈ మాధవి వివరించారు. అలాగే తడి చెత్త ద్వారా ఆర్గానిక్ కంపోస్ట్ తయారు చేస్తున్నట్లు కమిషనర్ కు తెలియజేశారు.. వీటి నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, అధికారులు ఉన్నారు.

## ఘనంగా ధరిత్రి దినోత్సవం

వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. కన్న తల్లి ఋణం... మాతృభూమి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేమని మనం నేడు చేస్తున్న కాలుష్యం వల్ల భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించలేమని అది గుర్తించే ఆనాటి అమెరికన్ .."సెనేటర్ గెరాల్డ్ నెల్సన్" ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే) కు రూపకల్పన చేసాడని భాస్కర్ రెడ్డి అన్నారు. మన భవిష్యత్ మన చేతులలోనే ఉందని,అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. ప్రస్తుత వేసవి కాలంలో పక్షులకు దాహార్తి తీర్చే విధంగా మన ఇంటి పరిసరాలలో మంచినీటి పాత్రలు ఏర్పాటుచేసి పక్షులను సమీక్షించాలని పిలుపునిచ్చారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జామినేషన్ విభాగం డీన్. ప్రొ.పవన్ జొన్నలగడ్డ, డీన్. జే. డి.వెంకటేష్, ఎన్ ఎస్ ఎస్ కో.ఆర్డినేటర్ రాంబాబు, క్యాషియర్ పి.సత్యనారాయణరెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ముస్లింలకు తోఫాను అందించిన బత్తులదంపతులు

దీక్షలతో, దివ్య ఖురాన్ అవతరించిన ,ఈ పవిత్ర రంజాన్ మాసంలో, ప్రేమ, సహనం, దానం, భగవంతుని ధ్యానం కలిసిన ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి పవిత్ర రంజాన్ పండుగ ఇంత వైభవంగా చేసుకోవడం సంతోషంగా ఉందని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మిఅన్నారు. అలాగేమతసామరస్యానికి ప్రతీకగా ఆనందంతో వెల్లువిరిసిన పవిత్ర రంజాన్ మాసం ముగిసే ఈదుల్ పీతర్‌ను భక్తిశ్రద్ధలతోజరుపు కుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు బలరామకృష్ణ దంపతు లు రంజాన్ శుభాకాంక్షలు తెలియపరచామన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ఆ అల్లా ఆశీస్సులతో అందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఆయన చూపిన సన్మార్గంలో అందరూ నడిచి, ఆధ్యాత్మిక చిం తనతో మంచి జీవితం గడపాలని బత్తుల బలరామకృష్ణ వెంక టలక్ష్మి దంపతులు దేవుని ప్రార్థించామన్నారు. జనసేన పార్టీ పక్షాన బత్తులదంపతుల ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులు,సోదరీమణులు,మత పెద్దలు, సీనియర్ జనసేన నాయకులు, జనసైనికులు,వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారన్నారు.

## ముస్లీంలకు ఆత్మీయంగా జనసేన ఇఫ్తార్ విందు



**అమలాపురం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముస్లిం షాదీ ఖానా నందు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు విందు వడ్డించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ముస్లిం సాంప్ర దాయ వస్త్రాలను , శిరస్సు పై ముస్లిం సంప్రదాయ టోపీ ధరించి వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్బంగా ఆయన ముస్లింలకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించిన ఆయన, అల్లా దేవుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ బాగుండాలని, అందరూ ప్రార్థిం చాలని కోరారు. అనంతరం రాజబాబు ముస్లిం ప్రముఖులతో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ఆప్యాయంగా ముస్లిం సోదరులను పలకరించి విందును వడ్డించారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు మహమ్మద్ మహబూబ్ ఆసిఫ్, షఫీ,కరీముల్లా భాషా,ముక్ మీర్, మహ్మద్ బషీర్, షేక్ భాజీ, మహ్మద్ షరీఫ్, ముస్లిం సోదరులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న : మాజీమంత్రి గొల్లపల్లి

**మల్కిపురం ఏప్రిల్ 22 ప్రభాత వార్త :** జియా ఉద్దీన్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా మల్కిపురం లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భం గ గొల్లపల్లి మాట్లాడుతూ రంజాన్ మాసమంతా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉంటారని గొల్లపల్లి అన్నారు ఈ కార్యక్రమంలో అడబాల సాయి, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని,జంపన సత్యనారాయణ రాజు, పిండి సత్యనారాయణ, బొక్కా గోవింద్, మహమ్మద్ భాషా, గుత్తుల ఉమా, అడబాల నాని, అల్లూరి వెంకతరమరాజు, అల్లూరి శరత్ రాజు, చిటికెల వెంకన్న, బొక్కా పృధ్వి తదితరులు ఉన్నారు

## వసంతకుమార్ నిస్వార్ధ ప్రజాసేవకుడు



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** కామ్రేడ్ వసంత కుమార్ గత 35 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంఘాల్లో పనిచేసి నిస్వార్థ ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందారని, అటువంటి ప్రజా సేవకుడు మృతి చెందడం ఎంతో బాధాకరమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన వసంత కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కూలీల పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. విద్యార్ధి ఉద్యమానికి బాధ్యుడు ఎవరు లేకపోతే వసంత కుమార్ ద్వారానే అమలాపురంలో ఎస్ఎఫ్ఐని ప్రారంభించామని వివరించారు. వసంత్ కుమార్ మృతి ఎప్పటికీ తీరని లోటన్నారు. రాజశేఖర్,రమణి జడ్పిటిసి పందిరి శ్రీహరి రాంగోపాల్, పినిపే జయరాజు, సరెళ్ళ రామకృష్ణ, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఆర్పే నాయకుడు, టేకుమూడి ఈశ్వర రావు, జివి రమణ ,బొంతు రమణ, కారెం వెంకటేశ్వరరావు తదితరులు వసంత కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

---



## చాంబర్స్ భవనం స్థలంకు మంత్రికి వినతిపత్రం

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం శనివారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నిర్మాణం నకు ప్రభుత్వం నుండి స్థలం ఇప్పించమని కోరుతూ మంత్రి విశ్వరూప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు అల్లాడి స్వామినాయుడు, గౌరవ వ్యవస్థాపకులు గోకరకొండ హరిబాబు, అధ్యక్షులు భోణం సత్య వర ప్రసాద్, గౌరవ కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి, గౌరవ సలహాదారు వాసన పుల్లయ్య నాయుడు, కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్, కోశాదికారి దోమ్మటి సాయిబాబు, నల్లా పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జానకీయమ్మ సత్రం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రావులపాలెం, ఏప్రిల్ 22 (ప్రభాత వార్త) :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలోని శ్రీ ఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ప్రస్తుత వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు సత్రం వద్ద ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సత్రం ఈవో మీసాల రాధాకృష్ణ తెలిపారు. చలివేంద్రం ప్రారంభించి పలువురు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గంధం అన్నవరం, గ్రామ పెద్దలు, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




### వాడపల్లి వెంకన్న దేవస్థానానికి
# భారీ విరాళం

**• అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేసిన పి.ఆర్.ఆర్ డెవలపర్స్**



**ఆత్రేయపురం :** కోనసీమ తిరుమలగా ఖ్యాతి గాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్నదాన సత్రం నిర్మాణానికి పి.ఆర్.ఆర్ డెవలపర్స్ సంస్థ యాజమాన్యం రూ. 10లక్షలు విరాళాన్ని అందజేసింది. శనివారం సంస్థ అధినేత పాతపాటి రామాంజనేయరాజు, లక్ష్మి దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సంస్థ తరపున వారు ఈ విరాళాన్ని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా ఆలయ అధికారులకు అందజేసారు. ఇటీవలే వాడపల్లి వెంకన్న సన్నిధిలో సుమారు రూ.5 కోట్లతో నిధులతో అన్నదాన సత్రం నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో స్థిరపడిన ఆత్రేయపురం వాసి, పి.అర్.ఆర్ డెవలపర్స్ అధినేత పాతపాటి రామాంజనేయ రాజు తమ వంతు విరాళాన్ని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తమ సొంత ప్రాంతం ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి వెంకన్న సన్నిధిలో అన్నదాన సత్రం నిర్మిస్తున్నారని తెలుసుకుని రామాంజనేయరాజు తమ వంతుగా రూ.10 లక్షలు విరాళాన్ని స్వయంగా అందజేయడం అభినందనీయం అన్నారు. దాతలకు స్వామి వారి చిత్ర పటం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇరువర్గాల దాడి సంఘటనపై
# డిఎస్పి విచారణ..

**ఒమ్మింగి-రాచపల్లి లలో పోలీస్ బందోబస్తు..**



**ప్రత్తిపాడు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలోని ఒక దళిత వ్యక్తిని గాయపరిచరాని రాచపల్లి గ్రామంలో ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షులు ఏనుగు శ్రీను కార్యాలయం గాని ఇంటిపేరు దాడి చేసిన సంఘటన అందరికీ విధితమే.. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్ బాబు పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, కిర్లంపూడి, సబ్ ఇన్స్పెక్టర్లు ఎం. పవన్ కుమార్, సతీష్, శోభన్ కుమార్, రఘునాథరావు, మరియు డివిజన్ పరిధిలోని పలువురు ఎస్సైలు సిబ్బంది భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించారు. ఈ నేపద్యంలో సంఘటనా స్థలానికి పెద్దాపురం డిఎస్పి సుంకర మురళీమోహన్ సందర్శించారు. ఫిర్యాదుల పట్ల వొమ్మంగి శివారు క్వారీ రోడ్ లో జరిగిన సంఘటన పట్ల గాయపడిన వ్యక్తి స్టేట్మెంట్ తీసుకొని ఆ ప్రాంతంలో జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు దళితులకు న్యాయం చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు ఏనుగు శ్రీను కార్యాలయ దాడి ఘటన పట్ల పరిశీలించారు రెండు వర్గాల ఫిర్యాదులను స్వీకరించారు. వీటిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణలో జరిగిన సంఘటన పట్ల కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఎస్పి వెంట సిఐ కే.కిషోర్ బాబు, ఎస్సైలు ఎం పవన్ కుమార్, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

### చంద్రబాబు పై దాడికి యత్నించడాన్ని
# తీవ్రంగా ఖండిస్తున్నాం: నల్లమిల్లి




**అనపర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న యర్రగు%శీ%డపాలెం పర్యటనలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు సాక్షాత్తు మంత్రి అడ్డంకులు సృష్టించడం, రాళ్ల దాడి చేయడం , పోలీసులే దానికి ప్రోత్సహం అందించడం చూస్తుంటే రాష్ట్రంలో అటవీక రాజ్యం రాజ్యమేలుతోంది అనడానికి నిదర్శమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ, సాక్షాత్తు ఒక మంత్రి రోడ్ పైన బైఠాయించడం, చొక్క విప్పి సవాల్ విసరడం ఏవిధమైన స%శీ%కేతలు ఇస్తున్నాయనేది ప్రజానిక%శీ% అర్ధం చేసుకోవాలని , జెడ్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు నాయుడు పర్యటనకు అడ్డుకోవడం అనేది చాలా ఖండించాల్సిన విషయమన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 17న అనపర్తి లో చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకుని, పోలీస్ వాహనాలు అడ్డు పెట్టడం, సాక్షాత్తు పోలీస్ కానిస్టేబుల్స్ ను రోడ్ పై కూర్చోపెట్టడం వంటి వింత పోకడలు చూశామని, అనపర్తి కార్యకర్తల తెగువ చంద్రబాబు నాయుడు దైర్యం, మొక్కవోని దీక్షతో ఆ రోజు కార్యక్రమం విజయవంతంగ జరిగిందన్నారు. పోలీసులు ఎటువంటి భద్రత చర్యలు తీసుకోకుండా పూర్తిగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ భద్రత కల్పించాల్సిన పరిస్థితి కల్పించడం ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన కు అద్దం పడుతోందని అన్నారు. అదే విధంగా మరి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసినా, వాటిని అధిగమించి నిన్నటి రోజు వెయ్య కిలోమీటర్లు పూర్తి చేసారని తెలిపారు. ప్రజలను కలుసుకోవాలని, ప్రజాలతో మమేకం కావాలి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని పర్యటన లు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి ఈ విధంగా ఇబ్బందులు సృష్టించడం చాలా దుర్మార్గమైన విషయం. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు ఈ సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవాదానరెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు,మాజీ ఎంపీటీసీ ఓగిరెడ్డి రాధ తదితర నాయకులు పాల్గొన్నారు.

### మండలంలో పలువురిని పరామర్శించిన
# ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గోకవరం ఏప్రిల్ 22 ప్రభాత వార్త :** మండలం కేంద్రంలో గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన జట్ల సుబ్బారావు గోకవరం వైస్సార్సీపీ గృహసారధి అయిన అవుల సీతయ్య ఇటీవలే ఇద్దరూ స్వర్గస్తులైనారు. వారి కుటుంబాలను పమర్శించిన వారి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే అదే గ్రామానికి చెందిన వెలిశెట్టి శివకి పుట్టి మూగ, చెవుడుతో పుట్టిన అబ్బాయికి 5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆపరేషన్ చేయించిన శాసనసభ్యులు ఇటివలే ఈ అబ్బాయికి శాస్త్ర చికిత్స చేశారు. బాబు ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. బాబుకి ఎటువంటి సహాయం కావాలన్నా నాకు తెలియపరచాలని కోరారు.. వెదురుపాక గ్రామానికి చెందిన మామిడి పవన్ ఇటీవల కోరుకొండ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన శాసనసభ్యులు వైసీపీ నాయకులుగుమ్మళ్ల దొడ్డి గ్రామానికి చెందిన సత్యం చక్రం భార్య ఇటీవలే మరణించడం జరిగింది.వారికుటుం బసభ్యులను పరమర్శించారు అచ్చుతాపురం గ్రామానికి చెందిన అధికారి బుజ్జి అమ్మమ్మ ఇటీవలే మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ పరామర్శన కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల కన్వీనర్ పాట రాంబా బు హాస్పటల్ ఛైర్మన్ కర్రి సూరా రెడ్డి ఎంపిటిసి లో వార్డ్ నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

**ఆత్రేయపురం, ఫిబ్రవరి ( ప్రభాతవార్త) :** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే విశ్వాసంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. కాలినడకన వచ్చి దర్శించుకుంటామని మొక్కుకున్న భక్తులు శుక్రవారం రాత్రికే ఆలయానికి చేరుకుని శనివారం వేకువ జామునుంచి ఆలయం వద్ద స్వామి దర్శనానికి బారులు తీరారు. ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలు అందజేసారు. శనివారం ప్రత్యేక దర్శనం ద్వారా రూ.15,95,600, అన్నప్రసాద విరాళాల ద్వారా రూ.2,37,927, సేవల ద్వారా రూ.25,750, లడ్డూ విక్రయాల ద్వారా రూ.3,96,255, విరాళాల ద్వారా రూ.4,546, వెరసి రూ.22,60,078 ఆదాయం వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్యపై కేసు నమోదు

**కొత్తపేట, ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త) :**



వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఎస్సై మణికుమార్ తెలిపిన వివరాల ప్రకారం డి. రావులపాలెంకి చెందిన నల్లా దుర్గ భవాని అనే మహిళ వివాహానికి హాజరయ్యేందుకు కొత్తపేట మండలం వానపల్లి గ్రామం వచ్చి అదే గ్రామంలోని పుట్టింట్లో ఉంటుంది. ఆమె కుమారుడు అల్లరి చేస్తున్నాడని మందలించింది. అయితే దీనిపై భవానిని ఆమె తల్లి మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మణికుమార్ తెలిపారు.

## యానాంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**యానం ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో నెలవంకతో ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాస ఉపవాసదీక్షల అనంతరం యానాంలో రంజాన్ పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చారిత్రక జామియా మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అదేవిధంగా కోన వెంకటరత్నం నగర్ మజీద్ ఎ కూబా లో సైతం ప్రత్యేక ప్రార్ధనలకు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ముస్లిం సోదరులు పరస్పరం ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ పట్టణపరిధిలో ఉత్సాహంగా తిరిగారు. రంజాన్ను పురస్కరించుకుని స్థానిక జామియా మసీదుతో పాటు ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ఇమామ్ ఎమీ యజ్ఞాని రంజాన్ పర్వదిన ప్రాధాన్యతను వివరించారు. అదేవిధంగా మజీద్ ఎ కూబాలో ఇమామ్ మహ్మద్ రఫీ సైతం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం గూర్చి ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం, పవిత్ర ఆచరణ తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మసీదుల అధ్యక్షులు తాజుద్దీన్ భాషా, కాలేషా తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అశోక్ శుభాకాంక్షలు... రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని పేర్కొన్నారు.



# చంద్రబాబు కాన్వాయ్ పై దాడికి పాల్పడం అమానుష చర్య

**ముమ్మిడివరం. ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైసిపి వాళ్లు రాళ్లు దాడి ఘటనపై రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ తీవ్రంగా ఖండించారు. వైసిపి కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడడం నీచమైన చర్య అన్నారు , ఆయన పర్యటనకు నిరసన పేరిట పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారన్నారుస్వయంగా ఆదిమూలపు సురేష్ ముందుండి తన పార్టీ శ్రేణులను ఉసుగొల్పి రాళ్లు దాడి చేస్తున్న పోలీసులు చోద్యం చూస్తూ నిలబడి పోయారు, ఎర్రగొండపాలెంలో అన్ని పర్మిషన్లు తీసుకుని బాధ్యతయుతమైన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం రోడ్ షోకు అడ్డంగా రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ చొక్కా విప్పుకొని రోడ్డుకు అడ్డంగా కూర్చోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు మంత్రి అనుచరులు రాళ్ల దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రములో ప్రజాస్వామ్యం మచ్చుకైనా కనిపించడం లేదన్నారు ప్రస్తుతం లోకేష్ పాదయాత్రకు, చంద్రబాబు రోడ్ షో లకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దుర్మార్గాలకు ఒడిగడుతున్నారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి పూర్తిగా ఓటమి భయం పట్టుకుందని, మీరు చేసిన దుర్మార్గాలు ప్రజల గుండెల్లోకి చొచ్చుకొని పోయి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారన్నారు అధికార దాహం పెరిగిపోయి సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపి ఆ రక్తపుమరకలు చంద్రబాబు నాయుడుకు అంట కట్టి ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్న దుర్మార్గపు సంస్కృతి జగన్మోహన్ రెడ్డి దే అన్నారు..

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శివన్నారాయణ

**ముమ్మిడివరం ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాళ్ళరేవు మండలానికి చెందిన కుడిపూడి శివన్నారాయణ నియమితులయ్యారు వైస్ చైర్మన్ గా కాట్రేనికోన మండలానికి చెందిన కాశి హనుమంతరావు సభ్యులుగా సంగాని వీర నాగేశ్వరమ్మ ముసునూరి శ్రీలత సవరపు లోవ లక్ష్మి ముదునూరి వెంకటేశ్వరరాజు వల్లభ రెడ్డి పద్మావతి మందపాటి మహాలక్ష్మి ఖాజా అరుణ బసవా లక్ష్మణరావు నక్కా మరియా వరసాల రమాదేవి తూనుకుంట్ల ప్రభాకర్ రావు చింతలపూడి చిట్టి బాబు రమణాతి బాలకృష్ణ లతోపాటు నగర పంచాయతీ చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ మెండా వెంకటేశ్వరరావు అగ్రికల్చర్ ఏడీ ఎం వెంకట రామారావు జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారిని కే ఎస్ వి విశాలాక్షిలతో కూడిన కమిటీని నియమించారు ఈ కమిటీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనుంది



## ఘనంగా సీపీఐఎంఎల్ అవిర్భావదినోత్సవం

**సీతానగరం ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండలంలో సీపీఐఎంఎల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జెండా ఆవిష్కరణ అనంతరం వీరబాబు మాట్లాడుతూ సీపీఐఎంఎల్ పార్టీ పేదల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడుతూ అనేక సంఘటనల్లో పేదలకు న్యాయం చేసిందని భూస్వాములకు బడా నాయకులకు భయపడి పోరాటాల్లో వెనక్కి తగ్గే పార్టీ కాదని గుర్తు చేస్తూన్నాముని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు దశాబ్దాలుగా అన్యాయం జరిగిందని పేదలకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి తరువాత వారిని పట్టించుకున్న పరిస్థితి లేదని ఎన్నికల్లో ఇళ్ల స్థలాలు ఇస్తాం అంతో ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం ప్రెసిడెంట్ సిద్ది నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, నియోజవర్గ మహిళా సభ్యురాలు పలివెల జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు ఎల్లమ్ నారాయణరావు, సిపిఐ ఎంఎల్ మండల మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## స్వామి సన్నిధిలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**మామిడికుదురు.ఏప్రిల్22 ప్రభాతవార్త :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో శనివారం ఉదయం పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో ఆలయానికి వచ్చే



భక్తులకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ బొంతు నీలిమ,పిచ్చుక చిన్న,కొమ్ముల రాము,తులా గోపాలకృష్ణ,గెడ్డం కృష్ణమూర్తి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు పై దాడిని ఖండించిన

**• మాజీమంత్రి గొల్లపల్లి**

**మలికిపురం ఏప్రియల్ 22 ప్రభాత వార్త :** జాతీయ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడి రోడ్ షో పై వైస్సార్సీపీ రౌడీ మూకలు రాళ్ళ దాడి చేయటాన్ని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తీవ్రంగా ఖండించారు. గొల్లపాలెం గ్రామశేఖ అద్యక్షులు గుండుమేను నాగేశ్వరరావు అద్యక్షతన జరిగిన గ్రామశేఖ సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా,ఎర్రగొండపాలెంలో అన్ని పర్మిషన్లు తీసుకుని భాద్యత యుతమైన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఇదేమిఖర్మ కార్యక్రమం రోడ్ షో కు అడ్డంగా బాధ్యత మరచి రాష్ట్ర మంత్రి అదిమూలం సురేష్ గుడ్డలు విప్పుకుని రోడ్డుకు అడ్డంగా కూర్చోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. మంత్రి అనుయాయుల రాళ్ల దాడి చేయటం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అనేది మచ్చుకైనా కనిపించడం లేదని. ప్రస్తుతం లోకేష్ బాబు పాదయాత్ర కు చంద్రబాబు రోడ్ షో లకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దుర్మార్గాలకు ఒడి కడుతున్నారని, వైస్సార్సీపీ ప్రభుత్వానికి పూర్తిగా ఓటమి భయం పట్టుకుందని, వీరు చేసిన దుర్మార్గాలు ప్రజల గుండెల్లోకి చొచ్చుకొని పోయి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని అధికార దహం పెరిగిపోయి సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపి,



ఆ రక్తపు మరకలు చంద్రబాబు నాయుడు కు అంటగట్టి ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్న దుర్మార్గపు సాంస్కృతిక ఈ వైస్సార్సీపీ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సాయిబాబు, సర్పంచ్ మందపాటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మట్టా ఆనంతలక్ష్మి, చాగంటి స్వామి, నాగళ్ల బేబి, నల్లి దాసు, ఎలుమర్తి గంగాధరం, గుండుమేను శ్రీనివాసరావు, గుండుమేను సూరిబాబు, పితాని నాగరాజు, నాగళ్ల సత్తిబాబు, గుండుమేను శ్రీనివాసరావు, చెవ్వాకుల రామకృష్ణ, గుండుమేను విజయరావు, మందపాటి పెద్దిరాజు, కందుల నర్సింహ స్వామి, ముస్కుడి బాబ్జి, పితాని సూరిబాబు, జాలెం పండు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**కాట్రేనికోన ఏప్రిల్22(ప్రభాతవార్త) :** ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల బాబి పిలుపునిచ్చారు. శనివారంకాట్రేనికోన మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తగూడెం రాంబాబు మాజీ సెక్రెటరీ శంక సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గ్రంధి నాను బాబు స్వగృహంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు సమావేశం కాగా ముఖ్య అతిథిగా కంచర్ల బాబి హాజరయ్యారు. ఈ సందర్భంగా కంచర్ల బాబి మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఆర్యవైశ్యుల రాజకీయ, సామాజిక, సాంఘిక సమస్యలను చర్చించేందుకు ఆర్యవైశ్యుల మార్గదర్శి శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో మే 7వ తేదీన రాజమండ్రిలో జరిగే ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేయాలని కంచర్ల బాబి పిలుపునిచ్చారు. జిల్లాలో వైశ్య సమాజికవర్గ 5లక్షల పైబడి ఓట్లు బలం వుండి అదే స్థాయిలో రాజకీయ పదవులు సాదించుకోవడంలో వెనుకబడి వున్నామని,గ్రామ స్థాయి నుంచి ఆర్యవైశ్యులను చైతన్య పరచడమే ధ్యేయంగా జిల్లా నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కంచర్ల కృష్ణ మోహన్ ,ఉపాధ్యక్షులు వాసవి సూరిబాబు ,జోన్ కన్వీనర్ సింగంశెట్టి నగేష్ జాయింట్ సెక్రెటరీ గ్రంధి నానాజీ కాట్రేనికొన చెయ్యేరు ,చెయ్యేరు అగ్రహారం , పల్లంకుర్రు నడవపల్లి గ్రామాలకు చెందిన ముఖ్య ఆర్య వైశ్య నాయకులు హాజరయ్యారు. రెండు మండలాల నుండి మే 7న జరిగే ఆత్మీయ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించారు శంఖ సుబ్రహ్మణ్యం కొత్త గుండు రాంబాబు గోకవరపు సురేష్ చెరకు రాంబాబు ఆదిత్య మునుకూరు వీరేశ్వర రావు గ్రంధి నాగభూషణం రమేష్ మణికంఠ తదితరులు పాల్గొన్నరు.

## మతసామరస్యాన్ని చాటే రంజాన్ పండుగ

**అంబాజీపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** రంజాన్ మాసంను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నా మండలంలోని ముస్లీం సోదరులంతా రంజాన్ పండుగను శనివారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మనుషుల మధ్య ప్రేమ, ధనిక,పేద తేడా లేకుండా,శత్రుత్వం అనేది అసలుండకూడదు అనే పవిత్ర ఖురాన్ మాటలను తూచా తప్పకుండా పాటిస్తామని పలువురు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు



నిర్వహించి అనంతరం ఖబర్ల (శ్మశానాల)కు వెళ్ళి అక్కడ దివంగతులైన తమ పెద్దల ఆత్మశాంతి కోసం నివాళు లర్పించారు. ఎండీ.రఫీ, ఎండీ.ఆరీఫ్, ఎం.డి.ఇస్మాయిల్, ఎస్.కె.కరీముల్లా, కరీం, పాషా, డాక్టర్ సురాజ్, డాక్టర్ వల్లి, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర నేపథ్యంలో అనపర్తిలో టిడిపి సంబరాలు

**అనపర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర చేపట్టి వెయ్యి కిలోమీటర్లు పూర్తియైన సందర్బంగా అనపర్తిలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సి నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర 1,000 కిలోమీటర్లు పూర్తియైన సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ , ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ లోకేష్ చేపట్టిన యాత్ర విజయవంతంగా సాగుతోందని



రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవాదానరెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు,మాజీ ఎంపీటీసీ ఓగిరెడ్డి రాధ, తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వహాక కార్యదర్శి బాసి,కర్రి శ్రీనివాసరెడ్డి,నాయకులు పాల్గోన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్

**అమలాపురం, ఏప్రిల్22,ప్రభాతవార్త :** ముస్లింల అతి పవిత్రమైన పండుగల్లో ఒకటైన రంజాన్ ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమలాపురంలో మొల్ల ముస్తఫా మస్జిద్, జామియా మస్జిద్ లలో ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజులను చదివారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. తొలుత ఇమామ్ మహమ్మద్ రాజా ఆధ్వర్యంలో నమాజులను పూర్తి చేశారు. అనంతరం పేదల పట్ల ప్రతి ఒక్కరు దయాగుణంతో మెలగాలని ఆయన బోధించారు.రంజాన్ మాసం అతి పవిత్రమైందని అలాగే మిగిలిన రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ సమయానికి నమాజుల్లో తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహమ్మద్ అమీర్,మహమ్మద్ ఆజం, మొహిద్దిన్,వలి,అలీ,ఖాన్,లాల్, మహమూద్,ఖాదర్ వలీ, మొహమ్మద్ బషీర్,ఫిరోజ్, రాజేష్,షఫీ,కరిముల్లా బాబా తో పాటు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే కొండేటి**



**అంబాజీపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం సచివాలయం 3లో వైఎస్సార్సీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో గడపగడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్ లేట్ ను లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలోని 98 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డిదేనన్నారు. రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని, హౌసింగ్ లోన్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, ఎంపీటీసీ మట్లా పార్వతి,పార్టీ జిల్లా ప్రచార కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, కుడుపూడి సత్తిబాబు, విత్తనాల శేఖర్, మైలా ఆనందరావు, కుసుమ శ్రీను, మట్టపర్తి బాలాజీ, కుసుమ వరలక్ష్మి, మట్టపర్తి హరి, మట్టపర్తి యజ్ఞశ్రీ తదితరులు పాల్గొన్నారు. అనంరతం పార్టీ నాయకుడు రొక్కాల బాపూజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అల్లవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** అల్లవరం మండలం బెండమూర్లంక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గల బెండమూర్లంక, కొమరగిరిపట్నం, తుమ్మల పల్లి, మొగళ్ళ మూరు, ఓడలరేవు గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు అల్లవరం ఎలక్ట్రికల్ ఏఈ అర్.సూర్య నారాయణ తెలిపారు. ఆదివారం ఉదయము 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జనసేన నాయకుల పరామర్శ

**మలికిపురం ఏప్రియల్ 22 ప్రభాత వార్త :** మలికిపురం మండలంలోని విశ్వేశ్వరాయపురం గ్రామ ఉప సర్పంచ్ బల్ల శ్రీను తల్లి ఇటీవల కాలం చేశారు, శ్రీను తల్లి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని రాజోలు జనసేన నాయకులు తెలియజేసారు. పరామర్శించిన వారిలో డాక్టర్ రమేష్ బాబు , గుండుబొగుల పెద్దకపు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గుండాబత్తుల తాతాజీ , సఖినేటిపల్లి మండల జనసేన అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్ , మలికిపురం మండల జనసేన అధ్యక్షులు మల్లెపూడి సత్తిబాబు , జనసేన నాయకులు పూర్ణ భాస్కర్ రావు , ఉండపల్లి అంజి , బోనం భాస్కర్ ,బల్ల శివ ,మేడిది బాబి లు పరామర్శించిన వారిలో వున్నారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వేసవిలో మామిడి..



## మ్యాంగో లస్సీ

మామిడి పండు చూడ గానే నోరూరు తుంది. అయితే మండు వేసవిలో మామిడి పండుతో చల్లని చల్లని లస్సీ చేసుకొని తాగితే ఎంతో ఉపశమనంగా అనిపిస్తుంది.

**కావలసినవి :** తాజా మామిడి గుజ్జు- ఒక కప్పు, యోగర్ట్- ఒక కప్పు, చల్లని పాలు లేదా నీళ్లు- సగం కప్పు, చక్కెర- రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి - పావు టీస్పూన్, అలంకరణ కోసం కొద్దిగా పిస్తా.

**తయారీ:** మిక్సీలో మామిడి పండు గుజ్జు వేసి మెత్తని పేస్టులా చేసుకొని ఒక పెద్ద గిన్నెలోని తీసుకోవాలి. ఇప్పుడు అదే గిన్నెలో యోగర్ట్ తరువాత చల్లని పాలు లేదా నీళ్ల పోయాలి. చక్కెర, యాలకుల పొడి కూడా వేసి బాగా కలపాలి. మ్యాంగో లస్సీని గ్లాసులో పోసి పిస్తాతో అలంకరించి సర్వ్ చేయాలి.

## మ్యాంగో ఐస్‌క్రీమ్



**కావలసినవి :** పాలు- ఒకకప్పు, క్రీమ్- మూడు కప్పులు, మామిడిపండు గుజ్జు - ఒక కప్పు, మామిడిపండు ముక్కలు - ఒక కప్పు, కస్టర్డ్ పౌడర్ - ఒక టేబుల్‌స్పూన్, వెనీలా - ఒక టేబుల్ స్పూన్, పంచదార-ఒక కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో పావు కప్పు పాలు తీసుకొని, అందులో కస్టర్డ్ వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. మిగిలిన పాలను మరొక పాత్రలో తీసుకొని పంచదార వేసి వేడి చేయాలి. పంచదార కరిగి, పాలు మరుగుతున్న సమయంలో కస్టర్డ్ మిశ్రమం వేసి కలుపు కోవాలి. కాసేపు మరిగిన తరువాత స్టవ్‌పై నుంచి దింపుకొని చల్లారనివ్వాలి. తరువాత మ్యాంగో ప్యూరీ, మామిడిపండు ముక్కలు క్రీమ్, వెనీలా వేసి కలుపుకోవాలి. మూత గట్టిగా ఉండే పాత్రలోకి మిశ్రమాన్ని మార్చుకుని ఫ్రిజ్‌లో పెట్టాలి. కాసేపయ్యాక ఫ్రిజ్‌లో నుంచి తీసి బాగా కలియబెట్ట మళ్లీ ఫ్రిజ్‌లో పెట్టి మ్యాంగో ఐస్‌క్రీమ్ సర్వ్ చేయాలి. ❑

## ఆమ్ పన్నా



పచ్చి మామిడి కాయ లతో చేసే ఈ డ్రింక్‌ను ఒకసారి రుచిచూస్తే మళ్లీ మళ్లీ తాగుతారు. ఆమ్ పన్నాను ఎలా తయారు చేయాలంటే..

**కావలసినవి :** పచ్చి మామిడికాయలు-రెండు, పంచ దార-కొద్దిగా, ఉప్పు-ఒక టీస్పూన్, బ్లాక్ రాక్ సాల్ట్, జీలకర్ర పొడి- రెండు టీస్పూన్లు, పుదీనా ఆకులు- కొన్ని, ఐస్‌క్యూబ్స్ - తగినన్ని.

**తయారీ విధానం :** మామిడికాయల లోపలి భాగం మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. చల్లారిన తరువాత మామిడికాయల తొక్కతీసి, లోపలి భాగాన్ని గుజ్జుగా చేయాలి. ఇప్పుడు మిక్సీలో మామిడికాయ గుజ్జు వేసి, పంచదార, ఉప్పు, బ్లాక్ రాక్‌సాల్ట్, జీలకర్రపొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. పుదీనా ఆకులతో గార్నిష్ చేసుకుని ఐస్‌క్యూబ్స్ వేసి చల్లగా ఉండగానే తాగాలి.

# తనను తాను త్యాగం చేసుకొని..

ఇంట్లో ఒక ఐఎఎస్ అధికారం ఉంటేనే గొప్ప అలాంటిది ఆ ఇంట్లో ఇద్దరున్నారు. ఇద్దరూ అమ్మాయిలు. వాళ్లని కలెక్టరమ్మలని చేయడం కోసం వాళ్లమ్మ చేసిన త్యాగం కూడా చిన్నదేం కాదు. ఆమె కూడా యూపిఎస్సీ విజేతనే. ఇంతకీ ఆ తల్లీ కూతుళ్ల ఎవరు? ఆమె చేసిన త్యాగం ఏంటి? టీనా దాబీ, రియాదాబీ.. వాళ్లమ్మ హిమానీకాంబ్లే.. ఇప్పుడు ఎంతోమందికి స్ఫూర్తిగా మారారు.



రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది టీనాదాబీ. అదే రాష్ట్రంలోని.. అల్వార్‌కి కలెక్టర్ రియాదాబీ. టీనా 2016 టాపర్‌గా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించింది. అప్పటికి రియా హైస్కూల్ విద్యార్థిని. అక్క సాధించిన విజయం. అమెలోనూ ఐఎఎస్ సాధించాలన్న స్ఫూర్తిని రగిల్చింది. అలా రియా కూడా 2020లో సివిల్స్ సాధించింది. ఈ అక్కాచెల్లెళ్లిద్దరికీ యువతలో ఎంత ఫాలోయింగ్ ఉందంటే.. ఇన్‌స్టాగ్రామ్, ట్వీట్టర్లలో లక్షలమంది వీళ్లని అనుసరిస్తుంటారు. టీనాకి ఇన్‌స్టాలో 16 లక్షలు, ట్విట్టర్‌లో నాలుగు లక్షలమంది అనుసరిస్తున్నారు. చెల్లెలు రియాకి ఇన్‌స్టాలో ఐదున్నరలక్షల మందికి పైగా అభిమానులున్నారు. అందుకే వీళ్లని అభిమానంగా సెలబ్రిటీ కలెక్టరమ్మలంటారంతా! వీళ్లిద్దరినీ తీర్చిదిద్దిన గొప్పతనం తల్లి హిమానీ కాంబ్లేదే. ఇందుకోసం ఆమె తన కెరియర్‌నే వదులుకున్నారు.



**తన కలని త్యాగం చేసి..** టీనా, రియాలు చదువుల్లో చురుగ్గా ఉండటం చూసి తన కెరియర్‌నే త్యాగం చేశారు హిమానీ కాంబ్లే. భూపాల్‌లోని మౌలానా అజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టాపర్ ఆమె. యూపిఎస్సీ రాసి ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఆఫీసర్ అయ్యారు. ఎన్నో కలలు, ఆశయాలతో ఐఈఎస్ అయిన ఆమె పిల్లల లక్ష్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ఉద్యోగం చేస్తూ కూడా పిల్లలను చదివించొచ్చు. కానీ వాళ్ల కోసం తన పూర్తి సమయాన్ని కేటాయించాలనుకున్నారు. యూపిఎస్‌సి కొట్టడం ఎంత కష్టమో నా కంటే ఎక్కువగా ఎవరికి తెలుసు? అందుకే పిల్లల కలలని నిజం చేయడం కోసం నా ఉద్యోగం వదలుకున్నా అంటారామె. నాన్న బిఎస్ఎన్ఎల్‌లో జనరల్ మేనేజర్. అమ్మ మా చదువుల కోసం వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుంది. ఆడపిల్లలు మగ పిల్లలకన్నా తీసిపోరని పదేపదే చెప్పింది. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి, ఆ దిశగా అడుగులేయడా నికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ప్రతి అవకాశాన్నీ వినియోగించు కోవడమెలాగో మాకు అమ్మే నేర్పింది. తనను తాను త్యాగం చేసుకొని మమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దన అమ్మకంటే మాకెవరూ ఎక్కువకాద'ని చెబుతుంది టీనా.

**టాపర్‌గానే కాదు..** గూగుల్‌లో అత్యధికంగా వెతికే సెలబ్రిటీల జాబితాలో టీనా కూడా ఒకరు సివిల్స్ టాపర్‌గా నిలిచే నాటికి ఆమెకు 22 ఏళ్లే. మొదటి సారి ఓ దళిత అమ్మాయి టాపర్ అయ్యిందంటూ ప్రశంసలు వెల్లువెత్తాయి. అది మొదలు ఐఎఎస్ కావాలని కలలు కనే లక్షలాదింది ఆమెని అనుసరించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఆమె వివాహం. రెండో పెళ్లి కూడా పెద్ద సంచలనమే. అయినా ఆమెని అనుసరించేవారి సంఖ్య ఏ మాత్రం తగ్గలేదు. కలెక్టర్‌గా ఆమె నిర్ణయాలనినే కాదు తన స్టైల్‌ని అభిమానించే వాళ్లూ ఎక్కువే . ఆమె పెట్టే ఒక్కో వీడియోకి లక్షల వీక్షణలుంటాయి.

**చెల్లితో కలిసి...** పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం ప్రధానాంశాలుగా సాగే అమృతసేన్ రచనలంటే టీనాకి చాలా ఇష్టం. ఆ పుస్తకాల ప్రభావంతోనే ప్రజాసేవలో అడుగుపెట్టానంటుంది టీనా. పుస్తకాలు చదివే సైఆమాజికపరమైన ఎన్నో అంశాలపై అవగాహన, స్ఫూర్తి పొందా. విధుల్లో పారదర్శకంగా ఉండటానికి అవే కారణం. మనల్నిచూసి మరికొందరు స్ఫూర్తి పొదాలనుకుంటా' అని చెప్పే టీనా సమయం ఉన్నప్పుడల్లా మధుబని చిత్రాలని వేసి ఒత్తిడిని దూరం చేసుకుంటుందట. ఇక అక్క ప్రభావంతో ఐఎఎస్ అయిన రియా రాజస్థాన్ గ్రామాల్లో ఎంతోమది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. పిల్లల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఆ అధికారులని సస్పెండ్ చేసి సామాజిక మాధ్యమాల్లో లక్షలమంది అభిమానులని సంపాదించుకుంది. ❑

చెలి చిట్కా



గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑

# అందమైన కళ్ల కోసం క్రీమ్



**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరా లకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్ల ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెస్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్స హిస్తుంది. ❑

# నాన్‌వెజ్ పచ్చళ్లు

## చికెన్ పచ్చడి..

**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: కిలో, కారం: కప్పు, ఉప్పు: ముప్పావు కప్పు, గసగసాలు: 3 టేబుల్‌స్పూన్లు, అల్లం:50 గ్రా, వెల్లుల్లి: పావుకిలో, నిమ్మరసం, అరకప్పు, జీలకర్ర పొడి- టీస్పూను, మెంతిపొడి, టీస్పూను, జీలకర్ర:2 టీస్పూన్లు, ఆవాలు:2 టీస్పూన్లు, పసుపు: టీస్పూను, నూనె:సరిపడా, మసాలా కోసం: ధనియాలు: 3 టేబుల్‌స్పూన్లు, లవంగాలు: ఆరు, దాల్చినచెక్క, రెండు అంగుళాలముక్క, యాలకులు: టీస్పూను, అనాసపువ్వు: ఒకటి 'ఇవన్నీ బాణలిలో ఓ రెండు నిమిషాలు వేయించి చల్లారాక పొడి చేయాలి), నూనె అరకిలో



**తయారుచేసే విధానం :** ● గసగసాలు వేయించాలి. మిక్సీలో వేసి మెత్తగా అయ్యాక అల్లంవెల్లుల్లి కూడా వేసి తిప్పాలి. ●. చికెన్ ముక్కల్ని ఉప్పు, పసుపు వేసికడిగి పక్కన ఉంచాలి. బాణలిలో నూనె వేసి ముక్కల్ని కొంచెంకొంచెంగా వేసి మీడియం మంటమీద బాగా వేయించాలి. తరువాత బాణలిలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల నూనె మాత్రమే ఉంచి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరవాత అల్లంవెల్లుల్లిముద్ద, పసుపు, గరంమసాలా వేసి బాగా వేయించి చల్లారనివ్వాలి. ● ఇప్పుడు వెడల్పాటి గిన్నెలో కారం, ఉప్పు, జీలకర్రపొడి, మెంతిపొడి వేసి కలపాలి. ఆరిన తరవాత వేయించిన పోపు, వేయించి పక్కన ఉంచిన చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం సరిపోలేదనుకుంటే మరికాస్త నిమ్మరసం పిండుకుంటే సరి.

## మటన్ పచ్చడి



**కావలసినవి :** మటన్‌ముక్కలు : పావుకిలో, ఉప్పు:తగినంత, మంచినీళ్లు: అరకప్పు, అల్లం తురుము: టేబుల్‌స్పూను, వెల్లుల్లి రెబ్బలు: 50 గ్రా.., గసగసాలు: టేబుల్‌స్పూను, జీలకర్రపొడి: అరటీస్పూను, మెంతిపొడి, అరటీస్పూను, కారం: పావుకప్పు, నూనె: సుమారుగా కప్పు, మసాలాకోసం: ధనియాలు: టేబుల్‌స్పూను, యాలకులు: రెండు, లవంగాలు: రెండు, అనాసపువ్వు: కద్దిగా, దాల్చిచెక్క, అంగుళం ముక్క.

**తయారు చేసే విధానం :...** ● మసాలాకోసం తీసుకున్నవన్నీ వేయించి పొడిచేసి ఉంచాలి. ● మటన్‌ముక్కల్ని కడిగి ఉప్పు, పసుపు జోడించి కుక్కర్‌లో వేసి నీళ్లు పోసి ఉడికించాలి. ● తరవాత బాణలిలో నూనె వేసి మటన్ ముక్కలు బాగా వేయించి తీయాలి. అందులోనే అల్లం వెల్లుల్లి, గసగసాల ముద్ద వేసి వేగనివ్వాలి. తరవాత మసాలాపొడి, పసుపు వేసి వేగాక వేయించి దించి చల్లారనివ్వాలి. ● ఓ గిన్నెలో ఉప్పు, కారం, మెంతిపొడి, జీలకర్రపొడి వేసి కలపాలి. తరవాత వేయించిన మటన్ ముక్కలు వేసి కలపాలి. ఇప్పుడు వేయించిన అల్లంవెల్లుల్లి గసాలముద్ద, మసాలా మిశ్రమం వేసికలపాలి. చివరగా నిమ్మరసం పిండితే సరి.

## చేప పచ్చడి



**కావలసినవి :** చేపముక్కలు:అరకిలో, పసుపు: టీస్పూను, కారం : 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు :తగినంత, నూనె: అరకప్పు, ఆవాలు : అరటీస్పూను, మెంతులు : అరటీస్పూను, అల్లంవెల్లుల్లి : 2 టేబుల్‌స్పూన్లు, మిరియాలపొడి : టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : ఐదు, కరివేపాకు రెబ్బలు : ఎనిమిది.

**తయారుచేసే విధానం ....** ● చేపముక్కలకు టీస్పూను కారం, అరటీస్పూను మిరియాలపొడి, పావుటీస్పూను పసుపు, కొద్దిగా ఉప్పు పట్టించి సుమారు అరగంటసేపు నాననివ్వాలి. ●. బాణలిలో నూనె వేసి చేపముక్కల్ని వేయించి తీయాలి. అడుగున కాస్త నూనె ఉంచి అందులో ఆవాలు, మెంతులు, కరివేపాకు వేసి వేయించాలి. మిగిలిన కారం, మిరియాలపొడి, పసుపు ఉప్పు వేసి కలపాలి. తరవాత అందులో వేయించిన ఏపముక్కలు వేసికలపాలి.

## రొయ్యల పచ్చడి

**కావలసినవి :** పొట్టు తీసిన రొయ్యలు : పావుకిలో, ఉప్పు: తగినంత, కారం : 2 టేబుల్‌స్పూన్లు, పసుపు : అరటీస్పూను, నూనె: సరిపడా, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి : రెండు కరివేపాకు : 2 రెబ్బలు, ఆవాలు : టీస్పూను, మెంతులు: టీస్పూను, గరంమసాలా : టీస్పూను.



**తయారు చేసే విధానం :** ● రొయ్యల్ని శుభ్రంగా కడిగి, కొద్దిగా ఉప్పు, టేబుల్‌స్పూను కారం, చిటికడు పసుపు పట్టించి ఓ గంటసేపు నాననివ్వాలి. ● నాన్‌స్టిక్‌పాన్‌లో ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. చల్లారాక మిక్సీలో వేసి పొడి చేసి పక్కన ఉంచాలి. ● బాణలిలో నూనె వేసి కాగాక రొయ్యలు వేసి అందులోని నీరంతా ఆవిరైపోయేవరకే వేయించాలి. తరవాత వాటిని పక్కకు తీసి పూర్తిగా చల్లారనివ్వాలి. ● మరో బాణలిలో కప్పు నూనె వేసి చిటపట న్నాక అల్లంవెల్లుల్లి వేసి వేయించాలి. తరవాత పచ్చిమర్చి, కరివేపాకు కూడా వేసి వేగాక మిగిలిన పసుపు, కారం, గరంమసాలా వేసి ఓ నిమిషం వేయించి చల్లారనివ్వాలి. తరవాత అందులో వేయించి తీసిన రొయ్యలు వేసి బాగా కలిపి నిమ్మరసం పిండి నిల్వ చేసుకోవాలి. ❑

# కీడుకు ప్రతికీడు చేయకు..



'బాధపడువారికి చేయబడిన బలాత్కారమును బట్టియు దరిద్రుల నిట్టూర్పులను బట్టియు నేనిప్పుడే లేచెదను రక్షణను కోరుకొనువారికి నేను రక్షణ కలుగజేసెదను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (కీర్తన 12:5). విశ్వాసులకు అనేక శ్రమలు, హింసలు, బాధలు కలుగుతుంటాయి. అయితే ప్రతీకారానికి మనం పూనుకోకూడదు. 'కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు, మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటిని గూర్చి ఆలోచన కలిగి యుండుడి. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది. కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటె అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము..కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:17-21). మన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, మన సహపనివారితో, తోటివిశ్వాసులతో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. మనల్ని ఆత్మీయంగా బల పరిచేందుకు దేవుడే వారిని మనకు వ్యతిరేకంగా మార్చవచ్చు. అవును సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడే మనం దేవుడి శక్తిని ఆశ్రయించగలం. ఆయన సన్నిధిలో భారంగా ప్రార్థించగలం. అయితే మనలోని భావోద్వేగాలు కొన్నిసార్లు దేవుడి నిర్ణయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేలా ప్రేరేపిస్తుంటాయి. తద్వారా తోటివారితో వాదోపవాదాలకు దిగడమేకాకుండా కోపాన్ని ప్రదర్శించవచ్చు. లేదా వారిపై ప్రతీకారచర్యలకు పూనుకోవచు ్చ. కాబట్టి తొందరపడి మనం ఎలాంటి కీడుకు ప్రతికీడుకు పూనుకోకుండా, సమస్తం చేయగల సమర్థవంతుడైన దేవుడికే వదిలివేయాలి. కొన్నిసార్లు మనం నిందల్ని, అవమానాలను సైతం భరించాల్సి రావచ్చు. అయినా పర్వాలేదు. సహనంతో దేవుడిపై విశ్వాసంతో మౌనంగా ఉండడమే అన్నింటికంటే ఉత్తమమైనది. విదేశాల్లోని కొన్ని దేశాల్లో ఎవరికైనా కోపం వస్తే వెంటనే బెడ్‌రూమ్‌లోకి వెళ్లి కొద్దిసేపు మౌనంగా, ఒంటరిగా గడిపేపి రావాలి. ఈ అలవాటును తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పుడే నేర్పిస్తుంటారు. ఇది మంచిది కూడా. ఇదే విధానాన్ని మనం అన్ని స్థలాల్లో పాటిస్తే ఇంకా మంచిది. అయితే మనల్ని ద్వేషించేవారి రక్షణ గురించి తప్పనిసరిగా మనం ప్రార్థించాలి. మనం కూడా ఒకప్పుడు దేవుడికి వ్యతిరేకంగా ఎన్నో పొరపాట్లను చేశాం. మనల్ని క్షమించిన దేవుడు కూడా క్షమించబడాలనే ఆశయం మనకుండాలి. అప్పుడే మనల్ని దేవుడు దీవిస్తాడు.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# బుజ్జాయికి దెబ్బతగలకుండా..



పిల్లలు పాకుతున్నప్పుడు వాళ్లని ఎంతని ఆపుతాం. ఇల్లంతా తిరిగేస్తుంటారు. అలా ఏ మూలకో వెళ్లినప్పుడు కబోర్డ్, తలుపులు, కిటికీల కొనలు తగిలే ప్రాదం ఉంది. వెనక్కి పడినా తలకి బలమైన గాయమవుతుంది. అలాకాకండుడా చిన్నారుల తలకు ఈ హెడ్ ప్రొటెక్టర్‌ని పెడితే ఏ మూలకు వెళ్లినా దెబ్బ తగలకుండా కాపాడుతుంది. నచ్చిందా మీ బుజ్జాయికీ పెట్టేయండి మరి. ❑

# 'కస్టడీ' నుంచి సెకండ్ సింగిల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ. మే 12న థియేటర్లలోవిడుదల కానుంది.. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. పోలీసుల గొప్పతనాన్ని తెలిపే ఫస్ట్ సింగిల్ సూపర్‌హిట్ అయ్యింది..తాజాగా ఈచిత్రంసెకండ సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. టైమ్ లెస్ లవ్ అనే పాటను ఈ నెల 23న విడుదల



చేయనున్నారు.. ఇళయరాజా, ఆయన కుమారుడు యువన్ శంకర్ రాజా ట్రాక్ స్కోర్ అందించారు. పోస్టర్ సూచించినట్టుగా ఇది రెట్రో స్టయిల్ నంబర్‌గా ఆకట్టుకుంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈచిత్రానికి ఎస్ఆర్ కతీర్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు.

**అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఈనెల 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకరప్రతిష్టాత్మకగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యలోహీరో అఖిల్ అక్కినేని చిత్ర విశేషాలను తెలిపారు.**



# 'ఏజెంట్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి

**ఏజెంట్ జర్నీ ఎలా మొదలైంది?**
నాకు లార్జన్ దేన్ లైఫ్, యాక్షన్ సినిమాలు అంటే ఇష్టం. మోస్ట్‌ఎలిజిబుల్ బ్యాచిలర్ చేస్తున్నపుడు ఎక్కడోవిన్న వెలితి.. ఆ సినిమా చాలా మంచి విజయం అందుకుంది.. నాకు యాక్సెప్టెన్స్ చాలా వరకు పెరిగింది. అయితే పర్సనల్‌ఘా నాకు ఇష్టమైన జోనర్ యాఓన్ లాక్ డౌన్ సమయంలో ఏంచేద్దామనే ఆలోచనలోఉననపుడు దర్శకుడు సురేందర్‌రెడ్డిగారినికలవటం జరిగింది.. అప్పటికే కథ ఇంకా తెలీదు.. కానీ ఏదైనా కొత్తగా ఫ్రెష్‌గా చేయాలని మాత్రం నిశ్చయించుకున్నాను.. ఒక కొత్తతరహా యాక్షన్ సినిమా చేసి ఫ్రెష్ కంటెంట్‌ని ఇవ్వాలనే ప్రయత్నంతో స్పై జోనర్‌ను ఎంపిక చేసుకుని ఏజెంట్ జర్నీమొదలైంది.


**మీ కుటుంబానికి ప్రేమకథలు బాగా నప్పుతాయి.. కానీ మీరు మాత్రం మాస్ యాక్షన్‌సినిమాలను ఇష్టపడటానికి కారణం?**
కారణం అంటే ఏం చెప్తాం... పలానా కలర్ ఎందుకు ఇష్టం అంటే ప్రత్యేకించి కారణాలు చెప్పలేం కదా.. చిన్నప్పటి నుంచియాక్షన్ సినిమాలే ఇష్టం.. రాజమౌళి గారిసినిమాలు అంటే పిచ్చి

**బాలనటుడిగా సిసింద్రీ అనే యాక్షన్ సినిమాచేశారు కదా?**
అపుడు నాకు 16 నెలలు.. అసలుఏం గుర్తులేదు(నవ్వుతూ).. ఇపుడు కూడ కొందరు సిసింద్రీ అని పిలుస్తారు.

**మీ నాన్నలా మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నారా?**
ఇప్పటికే నా ఆలోచన దృక్పథం ఏమిటంటే. అఖల్ సినిమాకు థియేటర్‌కి వస్తే ప్రేక్షకులకు ఎక్ట్రీమ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. చాలా హార్డ్‌వర్క్‌చేసి , సినిమాకు ఏడాది రెండేళ్ల పట్టినా.. ప్రేక్షకులకు థియేటర్‌లోగొప్ప అనుభూతి ఇచ్చే చిత్రాలు చేయాలని ఉంది..

**ఇది వరకు కొన్ని యాక్షన్ సినిమాలు వచ్చాయి.. వాటికి ఏజెంట్ కొత్తగా ఉంటుందా?**
ఏజెంట్ చాలా ప్రత్యేకమైన చిత్రం.. మమ్ముట్టి గారు లాంటి స్టార్‌ను ఎందుకు తీసుకున్నామో విడుదల తర్వాత మీకే తెలుసు_ంది.. ఇది కేవలం ఒక్క హీరో వైపు నుంచే నడిచే సినిమా కాదు. మూడు పాత్రలు మధ్య ఇంటెన్స్ డ్రామా జరిగే సినిమా ఇది.. మమ్ముట్టిగారి పాత్రతో నేనుప్రేమలోపడిపోయాను.. అంత అద్భుతంగా వచ్చింది కథ ఓ కొత్త ప్రపంచంలో జరుగుతుంది.. కంప్లీట్‌గా న్యూ సెటప్ . కచ్చితంగా ఏజెంట్‌కు ఓ కొత్త అనుభూతి ఇస్తుంది..

**అనిల్ సుంకర నిర్మాణంలో చేయటం ఎలా అన్పించింది?**
అనిల్‌గారు చాలా ప్యాషనేట్ , డేరింగ్ ప్రొడ్యూసర్.. చాలా సపోర్ట్ ..అలాంటి నిర్మాతలు చాలా అదరుగా ఉంటారు. తప్పకుండా ఆయనతో మరో సినిమా చేస్తాను.



# అక్షయ తృతీయ సందర్భంగా పవర్‌ఫుల్ పోస్టర్

అక్షయ తృతీయ సందర్భంగా అందరికీ శ్రేయస్సులు కలగాలని కోరుకుంటూ ఆదిపురుష్ మూవీ నుంచి జై శ్రీరామ్ నామం ప్రతిధ్వనించేలా ఒక లిరికల్ ఆడియో క్లిప్‌ను మేకర్స్ విడుదలచేశారు. సంగీత ద్వయం అజయ్ అతుల్ స్వర పరిచిన ఈ గీతాన్ని హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేశారు. భక్తి పాటలు కంపోజ్ చేఉయటంలో ది బెస్ట్ అన్పిం చుకున్న ఈ మ్యూజిక్ ద్వయం మరోసారి అద్భుతమైన ట్యూన్‌తో ఆకట్టుకున్నారు. ఈపాట సినిమాకే కాకుండా ఏళ్ల తరబడి విన్పించేలా, జై శ్రీరామ్ అనే నినాదం మార్మో గేలా ఉండబోతోంది.. ఈ ట్రాక్‌కు అనుగుణంగా రాఘవ్‌గా ప్రభాస్ అద్భుత పోస్టర్ ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీరాములు శౌర్యం, శక్తి బలం కన్పిస్తోంది.. ఓం రౌత్ దర్శకత్వం వహిం చారు. ఈచిత్రం ఈఏడాది జూఇన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'మాయా మశ్చీంద్ర' టీజర్‌ను లాంచ్ చేసిన సూపర్‌స్టార్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మాయా మశ్చీంద్రలో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్, ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్‌రామ్మోహనరావు నిర్మించారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. టీజర్‌లో సుధీర్‌బాబు మూడు పాత్రలు, వాటి క్యారెక్టరైజేషన్‌ను పరిచయంచేసేలా ఉంది.. దుర్గ జీవితంలో గర్ల్‌ఫ్రెండ్ కావాలని తపిస్తుంటాడు.. డీజే ఏవో కారణాల వల్ల అమ్మాయిలను వద్దనుకుంటాడు. పరశురామ్ ఈ ఇద్దరినీ చంపాలనుకునే



డెడ్లీ ఓల్డ్ డాన్, టీజర్ అసాధారణంగా అదే సమయంలో వినోదాత్మకంగా ఉంది.. మిర్నాళిని రవి, ఈషారెబ్బా గ్లామరస్‌గా కన్పించారు.. హర్షవర్ధన్ యూనిక్ కథతో పాత్రలను ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.

# 'రామబాణం' థర్డ్‌సింగిల్

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్నహ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీవిశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రంలో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ థర్డ్ సింగిల్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 24న నువ్వే నువ్వే పాటను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదలచేశారు. జగపతి బాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తు న్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది



# ఐశ్వర్య రాజేష్ 'ఫర్హానా' టీజర్



డ్రీమ్ వారియర్‌పిక్చర్స్ మరో యూనిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్యరాజేష్ ప్రధాన పాత్రలో డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ నిర్మించిన చిత్రం ఫర్హానా.. తమిళంలో సూపర్‌హిట్ చిత్రాలను అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న ఈచిత్రం టీజర్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో ఐశ్వర్యరాజేష్ కాల్ సెంటర్‌ఉద్యోగిగా నటిస్తోంది.. విమన్ సెంట్రిక్ సినిమాలో ఫర్హానా సరికొత్తగా కన్పిస్తోంది.. ఈచిత్రంలో సాధారణ మహిళల అనుభవాలు, వారి దృష్టి కోణం ప్రజెంట్ చేసేలా ఉంటుంది.. ఈ కథ ఐశ్వర్యపాత్ర చుట్టూ తిరుగుతుందని మేకర్స్ తెలిపారు.ఆమె ఆ పాత్రను అద్భుతంగా చేశారన్నారు. మే 12న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఫర్హానా విడుదల కానుంది.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' ఎల్లమ్మ పాట



ఎబి సినిమాస్ , నిహాల్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్లగమాన్ ప్రధానపాత్రల్లో నటించారు. రమేష్‌చెప్పాల దర్శకత్వం వహించారు. డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ,సీనియర్ నేత అద్దంకి దయాకర్ నటించటం విశేషం.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఇటీవల ప్రముఖులకు ప్రివ్యూషోను ప్రదర్శించారు.. నిర్మాత మాట్లాడుతూ, మంచి కథను కామెడీ వేలో చెప్పటం వల్ల ప్రేక్షకులకు రీచ్ అవుతుందని అన్నారు.

# 'విరూపాక్ష'కు మెగాస్టార్ అభినందన



సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ నటించిన తాజా చిత్రం విరూపాక్ష.. ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ బజ్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన అవుతోంది.. బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రేక్షకుల అభినందనలతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న ఈచిత్రంలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటించింది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు.. యువనిర్మాత బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి ,సుకుమార్ రైటింగ్స్ సంస్థల సంయుక్త నిర్మాణంలో సక్సెస్‌ఫుల్ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈచిత్రం విజయాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి, హీరో సాయిదరమ్‌తేజ్‌కు, చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. విరూపాక్ష చిత్రానికి వస్తున్న అద్భుతమై స్పందన చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. సాయిధరమ్‌తేజ్‌మళ్లీ ఓ బ్లాక్‌బస్టర్ విజయంతోప్రేక్షకుల ముందుకు రావటం హ్యాపీగా ఉందన్నారు.. టోటల్ యూనిట్‌కు హృదయపూర్వక అభినందనలు అంటూ మెగాస్టార్ తన ఆనందాన్ని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు.

# 'నాంది' కంటే 10రెట్లు ఇంటెన్స్ ఉంటుంది: అల్లరి నరేష్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్ , విజయ్ కనకమేడల మరోయూనిక్ , ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు. షైన్‌స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. ఇప్పటికేప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచింది.. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. కాగా ట్రైలర్‌ను ఖమ్మంలో ఘనంగా విడుదల చేశారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తన కెరీర్‌లో 60వ చిత్రమన్నారు.. ఈచిత్రం టీం మొత్తం



హార్డ్‌వర్క్‌చేసిందన్నారు.. నిర్మాతలు పెద్ద బ్యానర్‌లో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందనానరు. మే 5న ఈచిత్రం మీముందుకు రాబోతోందని అన్నారు.. ఉగ్రంలో మిస్సింగ్ కేసుల గురించిచెప్పటం జరిగిందన్నారు. చాలా రీసెర్చ్ చేసిన కథ అన్నారు. నాంది కంటే పది రెట్లు ఇంటెన్ ్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హరీష్ పెద్ది, అబ్బూరి రవి, తూమ్ వెంకట్ తదితరులు మాట్లాడారు.

# 'సెల్ఫిష్' నుంచి చైత్రగా ఇవానా పరిచయం

తొలిచిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్నయంగ్ హీరో అశిష్‌రెడ్డి, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్..తో వస్తున్నారు. ఇందులో ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. గతంలో విడుదల చేసిన పోస్టర్లలో రెక్లెస్ యాటిట్యూడ్ చూపించారు.. ఇపుడు ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇవానాను చైత్ర పాటలో పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇవానా ఏదో ఆందోళనలో ఉన్నట్టుగా కన్పించగా, ఆశిష్ ఆమెను తదేకంగా చూస్తున్నట్టు కన్పించారు.. ఐడీ కార్డ్ సూచించినట్టుగా ఇవానా ఇందులో ఫైనాన్షియల్ ఎనలిస్ట్‌గా కన్పిస్తోంది.. ఈ కథ హైదరాబాద్‌లోని పాతబస్తీలో జరుగుతుంది.. ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తి_గా కన్పిస్తారు.. అతను జీవితంలో తీపిని మాత్రమే కోరుకునే వ్యక్తిగా ఉంటాడు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.



# హారర్ కామెడీ కాన్సెప్ట్‌తో ఓ మంచి ఘోస్ట్

తెలుగు తెరపై మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎన్నో సినిమాలకు పనిచేసి,మరెన్నో విలువైన పాట లను అందించిన అనూప్ రూబెన్స్ సమర్పణలో మార్క్‌సెట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డాక్టర్ అభినికా ఐనబా తుని నిర్మాతగా శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఓ.ఎం.జి ( ఓ మంచి ఘోస్ట్) హారర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు..



ఈమేరకు ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ చేతులమీదుగా ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. తన చేతుల మీదుగా పోస్టర్‌ను రివీల్ చేయటం సంతోషంగా ఉందన్నారు.. సినిమా పోస్టరే చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, దర్శకుడు శంకర్ మార్తాండ , మాట్లాడుతూ, ఇది కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# ఈనెలాఖరున రాబోతున్న 'విద్యార్థి'

చేతన్ చీను, బన్నీ వోక్స్ జంటగా నటించిన చిత్రం 'విద్యార్థి'.. మధు మదాసు దర్శకత్వంలో మహాస్ క్రియేషన్స్ పతాకంపై ఆళ్ల వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. నిర్మాత



డిఎస్ రావు ఆధ్వర్యంలో ఈనెల 29న ఈచిత్రం విడుదలచేస్తున్నారు.. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోడిఎస్ రావు మాట్లాడారు.. ఈచిత్రంఆద్యంతం ఉత్కంఠగా ఉందన్నారు.. దర్శకుడికి ఇదితొలిచిత్రమైనా చాలా లావిష్‌గా తీశారన్నారు.చేతన్ మంచి స్టార్ అవుతాడని అన్నారు. ఈసినిమాపై నమ్మకంతో విడుదల చేయటానికి ముందుకొచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు మధు మాదాసు, హీరో చేతన్ చీను తదితరులు మాట్లాడారు. త్వరలో ప్రీరిలీజ్ వేడుక జరిపి ఈచిత్రాన్నిఈనెల 29న విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

## అధికారులందరూ సమన్వయంతో పనిచేసి

# కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి



జంగమాయపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**తరుగు పేరిట రైతులను మోసగిస్తే రైస్‌మిల్లర్ల లైసెన్సులు రద్దు చేస్తాం**

**మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**పెద్దమందడి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తే వారి లైసెన్సులు రద్దు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మనిగిళ్ల, పెద్దమందడి, అల్వాల, చిన్నమందడి, పామిరెడ్డిపల్లి, బలిజపల్లి, జంగమాయిపల్లి గ్రామాల్లో మంత్రి నిరంజన్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరి కొనుగోళ్ల ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎక్కడ కూడా ఇబ్బంది పడవద్దన్న ఉద్దేశంతో 7100 వరికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనన పేర్కొన్నారు.

రైతులు సాగు, పంట విక్రయాల్లో ఇబ్బంది పడకుండా రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ యాసంగిలో రాష్ట్రంలో 56.44లక్షల ఎకరాల్లో వరిసాగు చేయడం జరిగిందని వనపర్తి జిల్లా విషయానికి వస్తే 1.50లక్షల ఎకరాల్లో ఇక్కడి రైతులు వరి సాగు చేశారని, 4.20లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఈ ఏడాది దిగుబడి రానుందని ఆయన తెలిపారు. కోతలను బట్టి వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, యాసంగిలో తేమ శాతంతో పెద్దగా ఇబ్బందులు ఉండబోవని, కోతలు పూర్తి అయిన వెంటనే రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆయన రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని, ఆరుగాలం కష్టపడి రైతు పంట చేతికి వచ్చాక అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు పడవద్దన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి తెలిపారు. దేశంలో 100% వరి ధాన్యం సేకరిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ధాన్యం తరలింపుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దాదాపు రెండు గ్రామాల మధ్యలో పెద్ద గ్రామం అయితే ఒక కొనుగోళ్ల కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సాగునీటి రాకతో గ్రామంలో వ్యవసాయ స్వరూపం మారిందని, రైతులు ప్రతి ఎకరాను సాగుకు యోగ్యంగా మలుచుకొని వ్యవసాయం చేస్తున్నారని, మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ వేణు గోపాల్, డీఎం కొండల్‌రావు, డీఎస్‌ఓ సుదర్శన్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణ్యపు రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ విష్ణువర్దన్ రెడ్డి, వైస్‌చైర్మన్ కుమార్‌యాదవ్, సర్పంచులు వెంకట స్వామి, కుప్పిరెడ్డి సువర్ణ జగన్మోహన్‌రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, సిద్దయ్య, సతీష్, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివశంకర్, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్ ఉన్నారు.

## సచివాలయం భద్రత టిఎస్‌ఎస్‌పికి అప్పగింత

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన సచివాలయం భద్రతను రాష్ట్ర ప్రత్యేక పోలీసు పటాలం (టిఎస్‌ఎస్‌పి)కు అప్పగించారు. ఈ మేరకు డిజిపి అంజనీ కుమార్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు సచివాలయం భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) పర్యవేక్షించడం తెలిసిందే. అయితే ఈ నెల 30వ తేదీన నూతన సచివాలయం ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతను టిఎస్‌ఎస్‌పికి అప్పగించారు. టిఎస్‌ఎస్‌పికి చెం దిన 650 మంది సిబ్బంది ఇకపై 24 గంటలు నూతన సచివాలయం వద్ద వంతులవారీగా పహారా కాయనున్నారు. ఆరు అంతస్తులు, మెట్ల మా ర్గాలు, లిఫ్ట్‌ల వద్ద కూడా టిఎస్‌ఎస్‌పి సిబ్బంది పహారాగా వుంటారు. నూతన సచివాలయం వద్ద భద్రత కోసం 300 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా ఒక కమాండ్ కంట్రోల్ రూం సైతం ఏర్పాటు చేశారు. కాగా సచివాలయం భద్రతా ఏర్పాట్లను టిఎస్‌ఎస్‌పి చీఫ్ స్వాతి లక్రా స్వయంగా పర్యవేక్షించారు. సచివాలయం వద్ద భద్రతను పర్యవేక్షించేందుకు కమాండెంట్ స్థాయి అధికారి అధిపతిగా వుంటారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి ఏసిపి చంద్రశేఖర్

## ముగ్గురు క్రికెట్ బెట్టింగురాయుళ్ల అరెస్టు

### బైకు, ఏడు సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లుసహా 20 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్ (నిజాంపేట్), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్‌న స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ పవన్‌కుమా ర్, ఎస్ఐ మహేష్‌గౌడ్‌లతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ చంద్ర శేఖర్ నిందితుల వివరాలను వెల్లడించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతినగర్‌లోని కేఎస్ఆర్ క్లాసిక్ అపార్ట్‌మెంట్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారనే పక్కా సమాచా రంతో బాలానగర్ ఎస్ఓటీ, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. సోదాల సమ యంలో ముగ్గురు వ్యక్తులు బెట్టింగులకు పాల్పడుతున్నట్లు గురి్తంచి వారి వద్ద నుంచి రూ. 20.03లక్షల నగదు, 7మొబైల్ ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, 1 బైకు స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లికి చెందిన గణేష్ కుమార్(35), ప్రగతినగర్‌కు చెందిన శ్రీనివాస్‌రావు(33), ప్రగతి నగర్‌కు చెందిన రాంబాబ(33)లను నిందితులుగా గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి బ్యాంకు ఖాతాలో ఉన్న మరో రూ. 2లక్షల నగదును కూడా పోలీ సులు సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ ప్రధాన బుకీలైన గణేష్, పాండు, రాజేష్‌లు ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## బిజెపి నేతల్లో కాంగ్రెస్ బలపడుతుందనే భయం

### టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ బలపడుతుందనే భయం బిజెపి నేతలో స్పష్టంగా కనిపిస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విపక్షాలు ఏకమై పోరాడాల్సిన పరిస్థితి నుంచి వచ్చిన్నం అయ్యే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. ఈటల రాజేందర్ అవగాహన లేమితో, ఫ్రస్టేషన్‌తో చేసిన వ్యాఖ్యలు అనుకోవాలని అర్థం కావం లేదన్నారు. చేరికలు లేకనే ఈటల ఫ్రస్టేషన్ అవుతున్నారన్నారు. డాంబికాలు చెప్పుకున్ని ఈటల బిజెపిలో చేరారని, రూ. 18వేల కోట్లు పెట్టి రాజగోపాల్‌రెడ్డిని కోన్నారన్నారు. ఈటల రాజేందర్ ఆరోపణలు నిజమైతే రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించాలన్నారు. దమ్ముంటే ఈటల భాగ్యలక్ష్మి ఆలయం వచ్చిన ప్రమాణం చేయాలన్నారు. బుల్డోజర్ పెట్టినా బిజెపి లేవదన్నారు. మోడి, అమిత్ షా దగ్గర మార్కులు కొట్టేందుకు ఈటల ఆరోపణలు అన్నారు. చర్చ కోసం ఈటల తాపత్రయ పడుతున్నారన్నారు. ఓట్లు చీల్చేందుకు కెసిఆర్, బిజెపిలకు హైప్ ఇస్తున్నారని అన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్‌పై పోరాటంచేయాలన్నారు. సహార కుంభకోణంలో కెసిఆర్‌పై ఎందుకు కేసు కొట్టేసారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథపై జరిగిన అవినీతిపై బిజెపి స్టాండ్ స్పష్టంచేయాలన్నారు. ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని బిజెపి ఎందుకు తీసుకుందన్నారు. కర్ణాటకలో జెడిఎస్, ఎంఐఎం కలయిక వెనుక బిజెపి, బిఆర్ఎస్ ఉంద న్నారు. ఈటల చీపెస్ట్ పొలిటిషన్ అన్నారు. వ్యాపారాలను కాపాడుకునేందుకు ఈటల బిజెపిలోకి పోయాడని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్‌లో ఉంటాడని, రాజగోపాలరెడ్డి కోమటిరెడ్డిని అప్రతిష్టపాలు చేస్తున్నాన్నారు.

## 30న కానిస్టేబుల్ పోస్టులకు రాత పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న భర్తీలు తుది అంకానికి చేరాయి. ఇప్పటి వరకు ఎస్ఐ సహా ఇతర పోస్టుల కు సంబంధించిన రాత పరీక్షలు నిర్వహించిన పోలీసు నియామక మండలి ఈ నెల 30వ తేదీన కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తుది రాత పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో సివిల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఐటి, కమ్యూనికేషన్స్ విభాగాల అభ్యర్థులకు మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదు న్నర గంటల వరకు రాత పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా ఈ రాత పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో జరగనున్నాయి. ఇందుకు స ంబంధించి పోలీసు శాఖ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. కాగా ఈ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు పోలీసు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 24వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 28వ తేదీ అర్థరాత్రి 12 గంటల వరకు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

## బిజెపికి మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పినా మారలేదు: పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో నేనే పోటీ చేస్తే నాకు అనేక అవరోధాలు కల్పించారని, మునుగోడు ఉప ఎన్నికలలను కాంగ్రెస్ నేతను కొనుక్కుని బిజెపి తీసుకుని వచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత పాల్వాయి స్రవంతి అన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయి ఆరు నెలలు అయిందన్నారు. ఈటల రాజేందర్ కాంగ్రెస్‌పై చేసిన ఆరోపణలు వ్యక్తిగతమా? బిజెపి పార్టీ చేసిన ఆరోపణలా అంటూ ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి చేతిలో ఉన్నాయని, కాంగ్రెస్‌కు రూ. 25కోట్లు ఇస్తే కెసిఆర్ ఇస్తే ఏం చేస్తున్నారన్నారు. బిజెపిలో చేరికలు లేక ఈటల ఆవేదనతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమని ఖామయన్నారు. మునుగోడ ఉప ఎన్నికల్లో నేను పోటీ చేస్తే నాకు అనేక అవరోధాలు కల్పించారన్నారు. మునుగోడు ఉప ఎన్నికలను కాంగ్రెస్ నేతను కొనుక్కొని బిజెపి తీసుకునివచ్చిందన్నారు. ఈటల రాజేందర్ తన రాజకీయ అనుభవనాన్ని ఇలాంటి విమర్శలకు ఉపయోగిస్తున్నారన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి కల్వసుజాత మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌కు ఈటల స్పందించాలన్నారు. బిజెపి నేతల సోషల్ మీడియాకు పరిమితం అయ్యాయన్నారు.

## విద్యుత్‌షాక్‌తో కానిస్టేబుల్ మృతి



తాటి మహేందర్ (ఫైల్)

**వాజేడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని శనివారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన తాటి మహేందర్ (29) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా సోంపూర్‌లో ఐటీబీపీ 53 బెటాలియన్‌లో కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల సెలవుల పెట్టుకొని ఇంటికి వచ్చాడు. తన ఇంట్లో కూలర్ రిపేర్ చేస్తుండగా కరెంటు షాక్ కొట్టడంతో స్పృహ కోల్పోయిన తాటి మహేందర్‌ను గమనించిన కుటుంబసభ్యులు వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షించి మహేందర్‌కు మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. తాటి మహేందర్‌కు భార్య ప్రసన్న, మూడు నెలల బాబు, తండ్రి నారాయణ, తల్లి జయలక్ష్మి ఉన్నారు. తాటి మహేందర్ మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీటి పర్యం అయ్యారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వాజేడు ఎస్సై రేక అశోక్ తెలిపారు.

# కాంగ్రెస్‌పై ఆరోపణలు నిరూపించాలి

### మునుగోడు ఉపఎన్నికల్లో పార్టీకి రూ.25 కోట్లు ఇచ్చారన్నది అవాస్తవం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి రూ. 25కోట్లు ఇచ్చిందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించడం వాస్తవానికి విరుద్ధంగా ఉందని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గాంధీభవన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణకు అడ్డుకట్ట వేయడానికి బిజెపి నాయకత్వం రచించిన వ్యూహంలో భాగమే అన్నారు. బిజెపి నాయకత్వం తమ జాతీయనాయకుల ద్వారా ఎంత ప్రయత్నించినా క్షేత్రస్థాయిలో పట్టు సాధించలేక పోవడంతో దిగజారుడుతనంతో గ్లోబెల్ ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. మాటిమాటికి చేరికలపై దృష్టిసారించమని బిజెపి అధినాయకత్వం, రాష్ట్ర నాయకులను కోరడంతో రాష్ట్రంలో బిజెపి పరిస్థితికి, దివాళ కోరుతనానికి అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసిన ఈటల రాజేందర్ కాకి మటలు చెప్పొద్దన్నారు. తన దగ్గర ఆధారాలుంటే బయటపెట్టాలన్నారు. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ రూ. 25కోట్లు ఎవరి ద్వారా ఎవరికిచ్చారో, ఎక్కడిచ్చారో బయటపెట్టాలన్నారు. బిజెపి గ్లోబెల్ ప్రచారానికి పెద్ద దిట్ట అన్నారు. ఇన్ని రోజులు ఈటల రాజేందర్ ఒక నిబద్దత గల విశ్వసనీయ వ్యక్తిగా, అంతో ఇంతో నిజాయితీపరుడిగా ప్రజలు భావించేవారన్నారు. ఈ ఆరోపణలు ఆయన వ్యక్తిత్వంపై ఒక చెరగని మచ్చ ఏర్పడిందన్నారు.

# కంటి వెలుగులో 1.17 కోట్ల మందికి పరీక్షలు

- 18.19 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ
- 8,351 గ్రామ పంచాయతీలు, వార్డులు పూర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,17,75,604 మందికి కంటి పరీక్షలు పూర్తి చేశారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి 18,19,113 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేశారు. కంటిపరీక్షలు పూర్తి చేసుకున్న వారిలో పురుషులు 55,29,373 మంది ఉండగా.. స్త్రీలు 62,34,558 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 4896 మంది ఉన్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 18,19,113 మంది రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయగా.. 14,05,709 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ ఇవ్వాలని గుర్తించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 85,50,429 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యలుపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సంకల్పించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లను సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.



# ఐకెపి విఓఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### వారి సమ్మెను విరమింపచేయాలి

### సిఎం కెసిఆర్‌కు తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శనివారం లేఖ రాశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17,608 మంది ఐకేపీ వీవోఏలు గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని.. వారికి ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు, ప్రమోషన్లతో పాటు, సాధరణ మరియు ఆరోగ్య భీమా సౌకర్యం లేవని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. వీటి సాధనకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీవోఏలు చాలా కాలంగా పలు నిరసన కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో గత 6 రోజులుగా మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మెకు పూనుకున్నారని లేఖలో గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తూ, మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యులకు లోన్లు ఇప్పించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారని డ్వాక్రా సంఘాల లావాదేవిలన్నీ రికార్డు చేస్తూ.. ఎస్‌హెచ్ఐ లైవ్ మీటింగ్ పెట్టి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారని తమ్మినేని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంఘాల పనులే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అమలయ్యేలా వారే కృషి చేస్తారని తెలిపారు.

అయినప్పటికీ వారికి పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) నుంచి కేవలం రూ. 3900 మాత్రమే గౌరవవేతనం ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందన్నారు. గ్రామసంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వీవోఏల వ్యక్తిగత ఖాతాల్లో కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు. రూ. 10 లక్షల సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జాబ్ చార్టర్‌తో సంబంధం లేని ఆన్‌లైన్ పనులను వీరితో చేయించొద్దని, వీరిపైన మహిళా సంఘాల ఒత్తిడి లేకుండా ఎస్‌హెచ్ జీలకు వీఎల్ఆర్, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. వారి సమస్యలను పరిష్కరించి ఐకేపీ వీవోఏలకు న్యాయం చేయాలని తమ్మినేని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో కోరారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 49

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 49 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,261పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4987 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,54,330మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,821 మంది కోలుకోగా (99.47శాతం) శనివారం 31 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 329కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## దేవాలయ భూములను కొల్లగొట్టిన ఈటల కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమా?

### టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** దేవాలయ భూములను కొల్లగొట్టిన ఈటల కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిది సుధీకర్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపిలో ఎవరు చేరినా వారి మీద కేసులు ఉంటాయన్నారు. బిజెపిలో కెసిఆర్ కోవర్టులు ఉన్నారని ఈటల అన్నారు. ఈటల రాజేందర్‌పై అనేక ఆరోపణలు వచ్చాయన్నారు. హుజు రాబాద్ ఉప ఎన్నికలలో వందల కోట్లు ఖర్చు పెట్టి ఈటల రాజేందర్ గెలిచారన్నారు.

లెఫ్టిస్ట్ అయినా ఈటల రాజేందర్ రైటిస్ట్‌గా మారార న్నారు. ఈటల రాజేందర్ మరో కెసిఆర్‌లాగా మారారన్నారు. రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే బిజెపిలో పదవి వస్తుందని ఈటల భావిస్తున్నారన్నారు. ఈటలపై ఉన్న కేసులపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈటల రాజేందర్ తన విలువలను కాపాడుకోవాలన్నారు.

## లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల బిజెపిలో ఎలా చేరారు?

### మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** లెఫ్ట్ భావాజాలం గల ఈటల బిజెపిలో ఎలా చేరారు అంటూ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనీల్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఢిల్లీలో కలిసేందుకు హైదరాబాద్ నుంచి ఎవరి విమానంలో ఈటల వెళ్లారో తెలియదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ ఒప్పందంలో భాగంగానే ఈటల బిజెపిలో చేరారన్నారు. కెసిఆర్, ఈటల మద్య మంచి అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ బలం తగ్గించేందుకు కెసిఆర్, ఈటల మధ్య అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ బలం తగ్గించేందుకు కెసిఆర్, ఈటల వ్యూహం పన్నారన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో అవగాహన ఒప్పందంలో భాగంగానే ఈటలపై కెసిఆర్ బలహీన వ్యక్తిని పోటీలో పెట్టారన్నారు. హుజురాబాద్, మునుగోడు ఎన్నికల్లో బిజెపికి ఎన్ని కోట్లు వచ్చాయో ఈటల లెక్క చేస్తారా అన్నారు. కెసిఆర్ అవినీతిపై బిజెపికి ఎందుకు విచారణకు ఆదేశించడం లేదన్నారు. ఈటల భాగ్యలక్ష్మి ఆలయానికి రాకుంటే తప్పు ఒప్పుకుని గాంధీభవన్ ముందుకు ముక్కు నేలకు రాయాలన్నారు. కోవర్ట్ వ్యక్తిత్వం ఉన్న కౌశిక్‌రెడ్డి చేసే ఆరోపణలకు విలువ ఉండదన్నారు.

# వ్యక్తిగత కక్షతోనే రాహుల్‌గాంధీని వేధిస్తున్నారు

### రాహుల్ కుటుంబ త్యాగాలు మరచిపోవద్దు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధా అధికార నివాసాన్ని ఆగ మేఘాల మీద ఖాళీ చేయించి నడిరోడ్డున పడవేయడం దారుణమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. ఈ వ్యవహారం వెనుక రాజకీయ కక్షను మించి రాజకీయేతర కక్ష దాగుందని స్పష్టమవుతోందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీపై కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై హడావుడిగా లోక్‌సభ స్పీకర్ .. ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయడం.. ఆ వెంటనే ఎంపీగా దక్కిన నివాసాన్ని ఖాళీ చేయమని హుకుం చేయడం అంత వ్యక్తిగత కక్షలాగా అనిపిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అదానీల చేతికి మట్టి అంటకుండా కేవలం సాంకేతిక అంశాలను పైకి చూపించి రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దుచేసి అధికా రిక నివా సం నుంచి ఖాళీ చేయించారని నా రాయణ విమర్శిం చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం పోరాటం చేశారని.. జైలుకుసైతం వెళ్లారని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ తాత, ముత్తాతలు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని.. జైలుకు వెళ్లారని గుర్తు చేశారు.

ఆయన ముత్తాత మోతీలాల్ నెహ్రూ అలహాబాద్‌లో, ఢిల్లీలో ఖరీదైన భవనాలను దేశం కోసం ఇచ్చేశారని తెలిపారు. జవహార్‌లాల్ నెహ్రూ సైతం అనేక త్యాగాలు చేశారని.. రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణాలర్పించారని నారాయణ గుర్తు చేశారు.

అటువంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీపై వ్యక్తిగత కక్షతో సాంకేతిక అంశాలను చూపించి వేధిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి భవిష్యత్‌లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.